# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

ఆదివారం, సెప్టెంబరు 29, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సీజేఐ



తిరుమల: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ డీవై చంద్రచూడ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద ఆయనకు తితిదే ఈవో శ్యామలరావు స్వాగతం పలికారు. అనంతరం జస్టిస్ చంద్రచూడ్ గర్భాలయంలో శ్రీవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. రంగనాయకుల మండపంలో ఆయన కుటుంబ సభ్యులకు పండితులు ఆశీర్వచనాలిచ్చారు. తితిదే ఈవో ఆయనకు స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు.

# మహిళల భద్రతకు ఓ వ్యవస్థ అవసరం



### నల్సార్ 21వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

హైదరాబాద్: రాజ్యాంగ పీఠిక, ప్రాథమిక హక్కుల్లో భాగంగా సమానత్వం, అందరికీ సమాన న్యాయం అందించాలని, అయితే ధనవంతులతో సమానంగా పేదలకు న్యాయం అందడంలేదని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో మార్పు రావాల్సి ఉందని ఆకాంక్షించారు. భవిష్యత్తు తరాల న్యాయనిపుణులుగా ఈ మార్పును విద్యార్థుల నుంచి ఆశిస్తున్నానన్నారు. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో శనివారం జరిగిన 21వ స్నాతకోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మాట్లాడారు. రాజ్యాంగంలో ఆదర్శాలు, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను పొందుపరిచారని ఆమె అన్నారు. పీఠిక, ప్రాథమిక హక్కుల్లో పొందుపరిచిన సమానత్వం, సమాన న్యాయం ప్రభుత్వ ఆదర్శ సూత్రాల్లో ఒకటన్నారు. మహిళల భద్రత కోసం దేశవ్యాప్తంగా మహిళా న్యాయవాదులు, న్యాయ విద్యార్థులతో కలసి నెట్‌వర్క్ ఏర్పాటుకు నల్సార్ సాయం చేయాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. ఈ నెట్‌వర్క్ మహిళలపై జరిగే అఘాయిత్యాలను

- మిగతా 2వ పేజీలో



## మూసీ, హైడ్రాపై ఆచితూచి!

**ఈ రెండు అంశాల్లో జాగ్రత్తగా ముందుకెళ్లాలంటున్న టీపీసీసీ**

**హైదరాబాద్ సిటీ ఎమ్మెల్యేలతో సమావేశమైన పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్**

**అన్ని విషయాలతో కాంగ్రెస్ పార్టీ పక్షాన సీఎం రేవంత్‌కు సమగ్ర నివేదిక**

హైదరాబాద్: హైడ్రా, మూసీ సుందరీకరణ ప్రాజెక్టులపై ఆచితూచి ముందుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ రెండు ప్రాజెక్టులను చేపట్టడంలో ఎలాంటి అభ్యంతరం లేదని.. కచ్చితంగా ఈ విధానాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిందేనని టీపీసీసీ నేతలు అంటున్నారు. కానీ వీటి అమల్లో ముందుకెళ్లే విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే

2లో

## ఫ్యామిలీ డిజిటల్ కార్డులో

# యజమానిగా మహిళే



**వారి పేరిటే ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ**

**అక్టోబరు 3 నుంచి పైలట్ ప్రాజెక్టుగా**

**క్షేత్రస్థాయి పరిశీలన**

హైదరాబాద్: "ప్రభుత్వం జారీ చేయనున్న కుటుంబ డిజిటల్ కార్డు(ఎఫ్‌డీసీ)లో మహిళనే ఇంటి యజమానురాలిగా గుర్తించాలి. కుటుంబ సభ్యుల పేర్లు కార్డు వెనక వైపు ఉండాలి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రయోగాత్మకంగా వచ్చే నెల 3 నుంచి ప్రతి శాసనసభ నియోజకవర్గంలో రెండేసి ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేయిస్తామని, ప్రజల నుంచి బ్యాంకు ఖాతాలు, పాన్‌కార్డుల వంటి సమాచారం తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. ఈ మేరకు శనివారం సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఎఫ్‌డీసీలపై ఈనెల 25 నుంచి 27 వరకు రాజస్థాన్, హరియాణా, కర్ణాటక, మహారాష్ట్రల్లో అధికారులు అధ్యయనం చేసి, ముఖ్యమంత్రికి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కార్డుల జారీకి ఆయా రాష్ట్రాలు సేకరించిన వివరాలు, కార్డులతో ప్రయోజనాలు, లోపాలను వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు.

**ఆదివారానికల్లా మంత్రివర్గ ఉపసంఘానికి నివేదిక ఇవ్వాలి...**

"ఇతర రాష్ట్రాల్లోని మేలైన అంశాలను స్వీకరించాలి. ప్రస్తుతమున్న రేషన్, ఆరోగ్యశ్రీ, ఐటీ, వ్యవసాయ, ఇతర సంక్షేమ పథకాల్లో డేటా ఆధారంగా కుటుంబాన్ని నిర్ధారించాలి. డిజిటల్ కార్డుల కోసం సేకరించాల్సిన, వాటిలో పొందుపర్చాల్సిన, అప్‌డేట్ చేయాల్సిన సమాచారాన్ని నివేదిక రూపంలో ఆదివారం సాయంత్రానికి మంత్రివర్గ ఉపసంఘానికి అందజేయాలి. ఉపసంఘం సూచనల మేరకు జత చేయాల్సిన, తొలగించాల్సిన అంశాల సమగ్ర జాబితా రూపొందించాలి. అనంతరం 119 శాసనసభ నియోజకవర్గాల్లో ఒక గ్రామీణ, ఒక పట్టణ ప్రాంతాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయాలి. ఒకవేళ పూర్తిగా గ్రామీణ నియోజకవర్గమైతే... రెండు గ్రామాలు, పట్టణ/నగర నియోజకవర్గమైతే రెండు వార్డులు, డివిజన్లను ఎంపిక చేయాలి. అక్టోబరు 3వ తేదీ నుంచి ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఇంటింటి పరిశీలన చేయించాలి. గ్రామాల్లో ప్రతి నియోజకవర్గానికి ఆర్డీవో స్థాయి అధికారి, పట్టణ/నగర ప్రాంతాల్లో జోనల్ కమిషనర్ స్థాయి అధికారి పర్యవేక్షకులుగా ఉంటారు. ఈ పరిశీలన సమగ్రంగా, కచ్చితత్వంతో చేపట్టాలి. లోపాలకు తావివ్వకూడదు" అని సీఎం స్పష్టంచేశారు.



## గోదావరి నీళ్లు కాళేశ్వరం నుంచి కాకుండా మరెక్కడి నుంచి తెస్తారు?

### మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారిలా వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. రూ.1,500 కోట్లతో మూసీ సుందరీకరణ డీపీఆర్ చేస్తున్నారని.. రూ.150 కోట్లతో కనీస వైద్య సదుపాయాలు కల్పించలేరా అని ప్రశ్నించారు. 7 నెలల నుంచి మధ్యాహ్న భోజన బిల్లులు రావట్లేదన్నారు. హైడ్రా పేరుతో బలవంతంగా ఇళ్లు ఖాళీ చేయిస్తామంటే చూస్తూ ఊరుకోబోమని చెప్పారు. మూసీలో మురికి నీరు రాకుండా చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం కూలిపోయింది అంటూనే గోదావరి నీళ్లు తెస్తామంటున్నారని ఎద్దేవా చేశారు. గోదావరి నీళ్లు కాళేశ్వరం నుంచి కాక మరెక్కడి నుంచి తెస్తారో చెప్పాలని ప్రశ్నించారు.

**మూసీ పరివాహక ప్రాంతాల్లో భారాస నేతల పర్యటన**

హైదర్‌షా కోటలో భారాస నేతల పర్యటన దృష్ట్యా పోలీసులు భారీగా మోహరించారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటనకు భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లారు. హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, గంగుల కమలాకర్, మల్లారెడ్డి తదితరులు స్థానికులకు భరోసా ఇచ్చారు.

# మూసీ నిర్వాసితులకు శాశ్వత పునరావాసం, జీవనోపాధి కల్పిస్తాం

**ఏ ఒక్కరినీ బలవంతంగా తరలించం**

**2026 జూన్‌లోపు నదిలో**

**మంచి నీళ్లు ప్రవహించాలన్నదే సీఎం లక్ష్యం**

**పురపాలక ముఖ్యకార్యదర్శి దానకిశోర్**



హైదరాబాద్: మూసీకి, దాని పరీవాహక ప్రాంతాలకు పూర్వవైభవం తెచ్చేలా 2026 జూన్‌లోపు నదిలోకి వచ్చే నీటిని శుద్ధి చేసి మంచినీళ్లను ప్రవహింపజేయాలన్నదే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమని పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి, మూసీ ప్రాజెక్టు ఎండీ దానకిశోర్ తెలిపారు. కొత్త ప్రాజెక్టు మూసీ సుందరీకరణ కోసం మాత్రమే కాదని దానిని ప్రక్షాళన చేసి ప్రజలను ప్రమాదం నుంచి కాపాడేందుకేనన్నారు. నిర్వాసితులు ఎవరినీ బలవంతంగా తరలించడంలేదని ఆయన స్పష్టం చేశారు. నిర్వాసితుల్లో దాదాపు 90 శాతం మంది ఖాళీ చేసేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఎవరికైనా పట్టాలు ఉంటే 2013 చట్టం మేరకు రెట్టింపు ధరతో పరిహారం ఇస్తున్నట్లు చెప్పారు. శనివారం దానకిశోర్ హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌తో కలిసి సచివాలయంలో విలేకరులతో మాట్లాడారు. "హైదరాబాద్‌లో నిజాం హయాంలో 1927లో మూసీకి వచ్చిన వరదల వల్ల భారీ నష్టం జరిగింది. ఇప్పుడు చిన్న వర్షాలకే హైదరాబాద్ ముంపునకు గురవుతోంది. పరీవాహక ప్రాంతం మురికికూపంలా మారి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వందేళ్ల క్రితమే నిజాం మూసీ నది అభివృద్ధి నమూనాలను రూపొందించారు. ఇవి లండన్ థేమ్స్ నది కంటే అద్భుతంగా ఉన్నాయి. వర్షాలు, వరదల నుంచి కోటి జనాభా ఉన్న హైదరాబాద్ ప్రజలను కాపాడుకునేందుకే మూసీ పునరుద్ధరణ చేపట్టాం. నదిలోకి వస్తున్న మురుగునీటిని రూ.3,800 కోట్లతో శుద్ధి చేయనున్నాం. వారంలో టెండర్లు పిలుస్తున్నాం. మూసీ రివర్‌ఫ్రంట్ పక్కనే 55 కిలోమీటర్ల పొడవైన ఈస్ట్, వెస్ట్ కారిడార్లను నిర్మిస్తాం. దీంతో ట్రాఫిక్ తగ్గుతుంది. నదీ తీరం వెంట పార్కింగ్ సదుపాయాలు, పార్కులు నిర్మిస్తాం.. ఆధునికీకరణ వల్ల వ్యాపారాలు పెరుగుతాయి.

**ప్రతి కుటుంబాన్ని తరలించాకే ప్రాజెక్టు పనులు..**

మూసీ బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలోని ఇళ్లను ఎప్పటికైనా

- మిగతా 2వ పేజీలో




## నిర్మల, నడ్డాపై ఎఫ్ఐఆర్

**కంపెనీలను బెదిరించి ఎన్నికల బాండ్లు కొనిపించారని ఫిర్యాదు**

**బీజేపీ నేతలకూ ప్రమేయం..8 వేల కోట్ల దోపిడీ జరిగిందని ఆరోపణ**

**మార్చిలోనే ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం..కోర్టు ఆదేశాలతో స్పందన**

2లో



## అర్బన్ నక్సల్స్ గుప్పిట కాంగ్రెస్

**వారిని బుజ్జగించడానికి ఏమైనా చేస్తుంది**

**జమ్మూ కశ్మీర్ ఎన్నికల సభల్లో మోదీ**

2లో



## ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ లులు గ్రూప్

**జగన్ తీరు నచ్చక వెళ్లిన సంస్థ..**

**చంద్రబాబు సీఎం కావడంతో తిరిగి రాక**

**సీఎంతో ఆ సంస్థ ఛైర్మన్ యూసుఫ్ అలీ, బృందం భేటీ**

**సాదర స్వాగతం పలికిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**విజయవాడ, విశాఖ, తిరుపతిలో మాల్స్, మల్టీప్లెక్స్‌లు**

అమరావతి: గత ఐదేళ్లలో అప్పటి సీఎం జగన్, ఆయన ప్రభుత్వ తీరుతో విసిగి ఆంధ్రప్రదేశ్‌లో ఇక ఎప్పటికీ పెట్టుబడులు పెట్టబోమంటూ వెళ్లిపోయిన లులు గ్రూప్ ఇంటర్నేషనల్... చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో మళ్లీ రాష్ట్రంలో అడుగుపెట్టింది. ఆ సంస్థ ఛైర్మన్ యూసుఫ్ అలీ తన బృందంతో శనివారం అమరావతికి వచ్చారు. సీఎం చంద్రబాబు ఆయనను సాదరంగా ఆహ్వానించారు. తిరిగి వెళ్లేముందు ఆలింగనం చేసుకొని, కారు వరకూ వచ్చి వీడ్కోలు పలికారు. వీరి భేటీలో రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై

- మిగతా 2వ పేజీలో

# అర్బన్ నక్సల్స్ గుప్పిట కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

జమ్మూ,: అర్బన్ నక్సల్స్ గుప్పిట్లో కాంగ్రెస్ పార్టీ ఉన్నదని, వారిని బుజ్జగించడానికి ఆ పార్టీ ఏమైనా చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. కశ్మీర్‌లో జవాన్ల త్యాగాల గురించి కాంగ్రెసకు తెలియదని దుయ్యబట్టారు. “ఇది కొత్త భారతం. ఇంట్లోకి చొరబడి మరీ హతమారుస్తుంది” అంటూ 2016లో సరిగ్గా ఇదే రోజు (సెప్టెంబరు 28) పాకిస్థాన్‌పై జరిగిన మిలిటరీ సర్జికల్ స్ట్రైక్స్‌ను ఆయన గుర్తుచేశారు. జమ్మూకశ్మీరుకు రాష్ట్ర హోదా తొలగించి కేంద్రపాలిత ప్రాంతంగా మార్చడం అనేది కొద్ది కాలానికి మాత్రమే తీసుకున్న నిర్ణయమని మోదీ వివరించారు. జమ్మూకశ్మీర్‌లో మూడో విడత ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో శనివారం ప్రధాని మోదీ పర్యటించారు. జమ్మూ నడిబొడ్డున ఉన్న ఎమ్ఏఎమ్ స్టేడియంలో జరిగిన బీజేపీ ప్రచార సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్- ఎన్‌సీ కూటమి, పీడీపీ పార్టీలపై విరుచుకుపడ్డారు. కశ్మీర్ ప్రజలకు ఆ మూడు పార్టీలు అన్యాయం చేశాయన్నారు. అవి తమ కుటుంబాలకు మేలు చేసుకున్నాయేగానీ, అంతులేని బాధల్లో ఉన్న కశ్మీరీలను ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. లోపాయికారీ కాంగ్రెస్ రాజకీయాలు, నిర్లక్ష్యమే కశ్మీరీలకు శాపాలుగా మారాయన్నారు. “పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా జరిగిన మిలిటరీ సర్జికల్ స్ట్రైక్స్ విశ్వసనీయతను ప్రశ్నించే కాంగ్రెస్ ద్రోహాన్ని మరవగలమా? ఓటుబ్యాంకు కోసం విదేశీ చొరబాటుదారులకు కాంగ్రెస్ స్వాగతం పలుకుతోంది. సొంత ప్రజలను మాత్రం అవమానిస్తోంది” అని దుయ్యబట్టారు. జమ్మూకశ్మీర్‌కు త్వరలోనే రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని మోదీ అన్నారు. బీజేపీకి మాత్రమే ఆ శక్తి ఉన్నదని స్పష్టం చేశారు. “తమను గెలిపిస్తే పాత వ్యవస్థను పునరుద్ధరిస్తామని కాంగ్రెస్-ఎన్‌సీ, పీడీపీ చెబుతున్నాయి. బీజేపీకి అధికారం కట్టబెడితే మహిళా సాధికారికత కోసం పాటుపడతామని వివరించారు. “స్వయం సహాయక గ్రూపులను ఏర్పాటుచేసి అక్కచెల్లెమ్మలను ధనవంతులను చేస్తాం. తగిన శిక్షణ ఇప్పించి డ్రోన్లను వారికి ఇప్పిస్తాం” అని తెలిపారు.

## నిర్మల, నడ్డాపై ఎఫ్ఐఆర్




బెంగళూరు: కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, జేపీ నడ్డా సహా కర్ణాటక బీజేపీ నేతలపై సంచలన ఆరోపణలు వెలువడ్డాయి. దీంతో కేంద్ర మంత్రులు, రాష్ట్ర బీజేపీ నాయకులకు వ్యతిరేకంగా శనివారం బెంగళూరులోని తిలక్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. కర్ణాటకలో పలు కార్పొరేట్ కంపెనీలపై ఈడీ దాడులు చేయటం వెనుక కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఉన్నారని, వాటి ఆస్తుల్ని జప్తు, స్వాధీనం చేస్తామని బెదిరింపులకు దిగటంతో..సీఈవోలు, ఎండీలు, టాప్ ఎగ్జిక్యూటివ్స్ బలవంతంగా ఎన్నికల బాండ్స్ కొనుగోలు చేశారని ‘జనాధికార సంఘర్ష్ పరిషత్’ (జేఎస్‌పీ) సహ అధ్యక్షుడు ఆదర్శ్ ఆర్ అయ్యర్ ఆరోపించారు. బాండ్ల కొనుగోలు ముసుగులో దాదాపు రూ.8 వేల కోట్ల దోపిడీ జరిగిందని అన్నారు. కేంద్ర మంత్రులు, కేంద్ర, రాష్ట్ర బీజేపీ నాయకులకు ఈ కుట్రలో పాత్ర ఉందని తన ఫిర్యాదులో ఆరోపించారు. బాండ్ల ద్వారా సమకూరినదంతా బీజేపీ కేంద్ర మంత్రులు, బీజేపీ నేతలు నగదుగా మార్చుకున్నారని, బాండ్ల కొనుగోలు ముసుగులో ఈ దోపిడీ జరిగిందని అయ్యర్ తెలిపారు. ఇందుకోసం బీజేపీ నాయకులు వివిధ స్థాయిలో కలిసి పనిచేశారని చెప్పారు. ఈ ఏడాది మార్చి 30న తిలక్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో అయ్యర్ ఫిర్యాదు చేశారు. అక్కడి డీసీపీ అధికారిని కూడా కలుసుకున్నారు. ఆ ఫిర్యాదుపై పోలీసులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. దీంతో దీనిపై ఆయన కోర్టును ఆశ్రయించారు. పోలీసు అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. బెంగళూరులోని స్పెషల్ కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు తాజాగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. నిర్మలా సీతారామన్‌పై కేసు నమోదైనందున ఆమె వెంటనే కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేయాలని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య డిమాండ్ చేశారు. ఆమె రాజీనామాను డిమాండ్ చేస్తూ బీజేపీ నేతలు ఎప్పుడు ఆందోళన చేస్తారని ప్రశ్నించారు. ఎన్నికల బాండ్ల కేసులో నిష్పాక్షిక విచారణ జరిగితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం రాజీనామా చేయాల్సి వస్తుందన్నారు.

## డిప్యూటీ సీఎంగా ఉదయనిధి.. నేడు ప్రమాణం

**డిప్యూటీ సీఎంగా ఉదయనిధి.. నేడు ప్రమాణం**

చెన్నై: తమిళనాడు సీఎం స్టాలిన్ తనయుడు, మంత్రి ఉదయనిధి స్టాలిన్ డిప్యూటీ సీఎంగా ఎన్నికయ్యారు. తన మంత్రివర్గాన్ని విస్తరించడంలో భాగంగా స్టాలిన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. డిప్యూటీ సీఎంగా ఉదయనిధి ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు పదవీ ప్రమాణం చేస్తారు. ఉదయనిధితోపాటు సేంథిల్ బాలాజీ మంత్రిగా ప్రమాణం చేయనున్నారు. ఓ అవినీతి కేసులో అరెస్టు అయిన సేంథిల్ బాలాజీని మంత్రిగా గవర్నర్ తొలగించిన విషయం తెలిసిందే.



# మహిళల భద్రతకు ఓ వ్యవస్థ అవసరం

- మొదటిపేజీ తరువాయి



అడ్డుకోవడానికి, వీటికి సంబంధించిన కేసులను పరిష్కరించడానికి సంఘటితంగా పనిచేయాలన్నారు. నల్సార్‌లో యానిమల్ లా సెంటర్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, 20 ఏళ్ల కిందట ఒడిశాలో మత్స్య, జంతువనరుల అభివృద్ధిశాఖ మంత్రిగా చేసిన రోజులు గుర్తుకు వచ్చాయని రాష్ట్రపతి అన్నారు. జంతువులు, పక్షులు, చెట్లు, నీటివనరుల పరిరక్షణకు యువత కృషి చేస్తుందని భావిస్తున్నానని, నల్సార్ ఏర్పాటుచేసిన యానిమల్ లా సెంటర్ ఓ ముందడుగు అని పేర్కొన్నారు. అధ్యయన రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై యూనివర్సిటీ దృష్టి సారించడం సంతోషంగా ఉందన్నారు. అంతర్జాతీయ న్యాయరంగంలో వివాదాల పరిష్కారంలో భాగంగా న్యాయనిపుణులు, జడ్జిలు గణితాత్మక(అల్గారిథం) అంశాలతో కసరత్తు చేయాల్సి వస్తోందన్నారు. వృత్తిపరమైన ప్రగతికి, సామాజిక న్యాయం అందించడానికి సాంకేతికతను వినియోగించుకోవాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు.

### సమర్థ న్యాయపరిపాలన అవసరం

రాజ్యాంగసభ తుది ప్రసంగం సమయంలో అంబేడ్కర్ ప్రజాస్వామ్య సంప్రదాయాలను వివరించారని ముర్ము అన్నారు. సమర్థ న్యాయపరిపాలన.. సమాజంలోని సామాజిక, సాంస్కృతిక వాతావరణాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. జడ్జిలకు, కక్షిదారులకు మధ్య ప్రైవేటు సమావేశాలు ఉండరాదని, నిష్పాక్షిక న్యాయపరిపాలనకు అర్థశాస్త్రం అత్యంత ప్రాధాన్యం ఇచ్చిందని పేర్కొన్నారు. మహాత్మాగాంధీ న్యాయవాద వృత్తిని వదులుకున్నప్పటికీ.. చంపారన్ వద్ద మొదటి సత్యాగ్రహం ఉద్యమంలో రైతులకు న్యాయం చేయడానికి న్యాయవాద వృత్తిలోని నైపుణ్యాలను ఉపయోగించారన్నారు. న్యాయవాదులు న్యాయం అందించడానికి కోర్టులకు సహకరించాలన్నారు. వారు ఏ పాత్రలో ఉన్నా సమగ్రత, విలువలకు కట్టుబడి ఉండాలని ఆకాంక్షించారు.

### పతకాల్లో ముందు.. సంఖ్యలో వెనుక..

స్నాతకోత్సవం సందర్భంగా పతకాలు పొందిన వారిలో బాలుర కంటే బాలికలే ఎక్కువగా ఉన్నారని గమనించానని రాష్ట్రపతి ముర్ము పేర్కొన్నారు. అయితే డిగ్రీ పొందిన వారిలో బాలికల సంఖ్య తక్కువగా ఉందన్నారు. పలు పరిమితులున్నప్పటికీ తమ నైపుణ్యంతో బాలికలు.. తల్లిదండ్రులు గర్వపడేలా చేస్తున్నారని అభినందనలు తెలిపారు. నల్సార్ వీసీ శ్రీకృష్ణదేవరావు మాట్లాడుతూ నిధులు కేటాయిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. వచ్చే 25 ఏళ్లలో సిటీ క్యాంపస్‌ను అభివృద్ధి చేయడానికి మరింత సహకారం అందించాలని కోరారు. వివిధ రంగాల్లో న్యాయశాస్త్ర కోర్సులు అందిస్తున్నామని చెప్పారు. లా, ఎంబీఏ విద్యార్థులతో పాటు మొదటి బీబీఏ బ్యాచ్ సర్టిఫికెట్‌లు అందుకుంటోందని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలైన లా అండ్ టెక్నాలజీ, ఫోరెన్సిక్ సైన్స్, సైబర్ సెక్యూరిటీ, పబ్లిక్ పాలసీలతో పాటు అందరికీ న్యాయం అందించడానికి పారా లీగల్ స్కూల్, లీగల్ లిటరసీ, లీగల్ ఎయిడ్, సర్వీసెస్, కమ్యూనిటీ డిస్ప్యూట్ రిజల్యూషన్‌లను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. డిగ్రీలు పూర్తిచేసుకున్న విద్యార్థులు సామాజిక న్యాయం అందించడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్.నరసింహ, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ ఛాన్సలర్ జస్టిస్ ఆలోక్ అరాధే, రిజిస్ట్రార్ ఎన్.వాసంతి, పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ లులు గ్రూప్

- మొదటిపేజీ తరువాయి

చర్చించారు. విశాఖపట్నంలో మాల్, మల్టీప్లెక్స్, విజయవాడ, తిరుపతిలో హైపర్ మార్కెట్, మల్టీప్లెక్స్‌ల నిర్మాణంతోపాటు ఆహారశుద్ధి రంగంలో పెట్టుబడులకు యూసుఫ్ అలీ ఆసక్తి చూపారు. సులభతర, వేగవంతమైన వ్యాపారానికి తాము ప్రాధాన్యం ఇస్తున్నామని ఈ సందర్భంగా చంద్రబాబు వారికి తెలిపారు. లులు గ్రూప్ వంటి సంస్థల రాకతో పారిశ్రామికవేత్తల్లో ఏపీలో పెట్టుబడులపై చర్చ జరుగుతుందని, ఇది రాష్ట్రానికి మేలుచేస్తుందని అభిప్రాయపడ్డారు. పెట్టుబడుల్ని ప్రోత్సహించేందుకు తీసుకొస్తున్న నూతన పాలసీలను వివరించారు. ఏపీలో తిరిగి పెట్టుబడులు పెట్టేందుకు లులు గ్రూప్ ఆసక్తి చూపడం, మూడు ప్రాంతాల్లో ప్రాజెక్టులకు ముందుకు రావడంపై సీఎం ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఛైర్మన్‌తోపాటు సంస్థ ప్రతినిధుల్ని సత్కరించారు.ర

### జగన్ తీరు నచ్చక వెళ్లిపోయిన సంస్థ

రూ.2,200 కోట్ల పెట్టుబడితో విశాఖలో షాపింగ్‌మాల్, 5వేల సీట్ల సామర్థ్యంతో అంతర్జాతీయ స్థాయి కన్వెన్షన్ కేంద్రం, ఐదు నక్షత్రాల హోటల్ నిర్మాణంతో 10వేల మందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో 2018లో లులు





గ్రూప్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. 13.83 ఎకరాల భూములను కేటాయించడంతో లులు గ్రూప్ డిజైన్లు తయారు చేయించింది. ప్రాజెక్టుకు శంకుస్థాపన కూడా చేసింది. వైకాపా అధికారంలోకి వచ్చాక భూ కేటాయింపుల్లో అవకతవకలు జరిగాయంటూ.. రివర్స్ టెండరింగ్ పేరుతో ఒప్పందాన్నే రద్దుచేసింది. జగన్ ప్రభుత్వ తీరుతో నొచ్చుకున్న లులు గ్రూప్.. ఇక ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టబోమని ప్రకటన విడుదల చేసింది. వెంటనే తెలంగాణ, తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్, కేరళ సహా వివిధ రాష్ట్రాలు ఆహ్వానించడంతో అక్కడకు వెళ్లిపోయింది. తెలంగాణ, తమిళనాడుల్లో రూ.3,500 కోట్ల చొప్పున పెట్టుబడులతో ప్రాజెక్టులు ప్రారంభించింది. జగన్ తీరు నచ్చక వెళ్లిపోయిన ఆ సంస్థ ఇప్పుడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, చంద్రబాబు సీఎం కావడంతో మళ్లీ ఆంధ్రప్రదేశ్ తలుపు తట్టింది.

## మూసీ నిర్వాసితులకు శాశ్వత పునరావాసం, జీవనోపాధి కల్పిస్తాం

- మొదటిపేజీ తరువాయి

తొలగించాల్సిందే. అలాంటి వారికి శాశ్వత పునరావాసం కల్పించే ప్రయత్నం చేస్తున్నాం. డ్రోన్ సర్వే ద్వారా మూసీ తీరంలో 10 వేల ఇళ్లను గుర్తించి నగరవ్యాప్తంగా 14 ప్రదేశాలకు మారుస్తున్నాం. నిర్వాసితులకు రూ.25-30 లక్షల విలువైన ఇళ్లను ఇస్తున్నాం. ఇల్లు ఇవ్వడమే కాకుండా మహిళలకు మెప్మా ద్వారా జీవనోపాధి కల్పిస్తాం. స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల సమన్వయంతో అర్హులకు పథకాలు అందేలా చూస్తాం. విద్యార్థుల చదువులు దెబ్బతినకుండా గురుకులాల్లో ప్రవేశాలు కల్పిస్తాం. 23 ప్రాంతాల్లో హెల్ప్ డెస్క్‌లను కూడా ఏర్పాటు చేశాం. ప్రతి కుటుంబాన్ని తరలించి.. వారికి న్యాయం చేసిన తర్వాతే మూసీ ప్రాజెక్టు పనులు చేపడతాం. సియోల్‌లోని ప్రాజెక్టు వద్దకు మూసీ పరీవాహక ప్రాంత ఎమ్మెల్యేలు, మేయర్, కార్పొరేటర్లను అక్టోబరులో తీసుకొని వెళ్తాం. భవన నిర్మాణ అనుమతులకు త్రీడీ సాంకేతికతతో త్వరలో కొత్త యాప్‌ను తెస్తాం” అని దానకిశోర్ తెలిపారు. మూసీ వంటి భారీ ప్రాజెక్టును కాంగ్రెస్ మినహా అన్ని పార్టీలు వ్యతిరేకిస్తున్నందున దీనిపై అఖిలపక్ష సమావేశం ఎందుకు నిర్వహించడం లేదనే విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ దీన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

# మూసీ, హైడ్రాపై ఆచితూచి!



- మొదటిపేజీ తరువాయి

బాగుంటుందని పేర్కొంటున్నారు. దీనికి సంబంధించి టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ కొందరు హైదరాబాద్ సిటీ ఎమ్మెల్యేలతో మాట్లాడారని గాంధీభవన్ వర్గాలు చెప్తున్నాయి. హైడ్రా కూల్చివేతలు, మూసీ సుందరీకరణ పట్ల ప్రజల్లో సానుకూల స్పందన ఉందని, ప్రభుత్వానికి అభినందనలు అందుతున్నాయని.. కానీ ప్రజలకు ఈ అంశాల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యేలు, నేతలు స్పష్టం చేసినట్టు తెలిసింది. ఈ క్రమంలో కూల్చివేతల వలన కలిగే ప్రయోజనాలు, పరిహార ప్యాకేజీల గురించి ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని ప్రభుత్వానికి సూచించాలని టీపీసీసీ నిర్ణయించింది. ఈ అంశంలో జీహెచ్ఎంసీ యంత్రాంగం చురుగ్గా వ్యవహరించాల్సి ఉంటుందనే అంశాన్ని కూడా ప్రస్తావిస్తూ టీపీసీసీ పక్షాన ప్రత్యేక నివేదికను సిద్ధం చేస్తోంది. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ శనివారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ.. త్వరలోనే సీఎం రేవంత్‌ను కలిసి నివేదిక ఇస్తారని వెల్లడించారు. హరీశ్‌రావు తొలుత మల్లన్నసాగర్ బాధితులను ఓదార్చాలి మూసీ సుందరీకరణ, హైడ్రా కూల్చివేతల వల్ల పేదలకు నష్టం జరుగుతోందని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్‌రావు కన్నీరు పెట్టుకున్నారన్న అంశంపై మహేశ్‌గౌడ్ స్పందించారు. హరీశ్‌రావు ఓదార్చాల్సింది హైదరాబాద్‌లో కాదని.. సొంత జిల్లాకు వెళ్లి మల్లన్నసాగర్ బాధితులను ఓదార్చాలని సూచించారు. ఇన్నాళ్లూ మల్లన్నసాగర్ బాధితుల కన్నీళ్లు హరీశ్‌రావుకు కనిపించలేదా? అని ప్రశ్నించారు. నాడు మల్లన్నసాగర్ బాధితులను పరామర్శించేందుకు వెళ్తే అడ్డుకుని అరెస్టు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మూసీ నదిపై ఉన్నవన్నీ అక్రమ కట్టడాలేనని.. మూసీ ప్రక్షాళన జరిగితే నదీ పరీవాహకంలో ఉన్న రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో సాగునీరు పెరుగుతుందని చెప్పారు. హైడ్రా, మూసీ అభివృద్ధితో కొంతమంది సామాన్యులకు ఇబ్బంది కలుగుతుందని.. హైదరాబాద్ మొత్తానికి లాభం జరుగుతుందని మహేశ్‌గౌడ్ అభిప్రాయపడ్డారు.



## గురుకుల సిబ్బంది సమస్యల పరిష్కారానికి పోరుబాట

### మహాధర్నాలో టీఎస్‌యూటీఎఫ్
### - గురుకుల సంఘాల ఐకాస

రాంనగర్: రాష్ట్రంలోని గురుకులాల విద్యార్థులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి సంయుక్తంగా పోరాడాలని టీఎస్‌యూటీఎఫ్-గురుకుల సంఘాల ఐకాస నిర్ణయించింది. గురుకులాల సిబ్బంది పనివేళలను శాస్త్రీయంగా నిర్ణయించాలని, విద్యార్థుల మెస్ చార్జీలను పెంచాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం హైదరాబాద్ ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద టీఎస్‌యూటీఎఫ్, గురుకుల సంఘాల ఐకాస ఆధ్వర్యంలో మహాధర్నా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్సీ, ఆచార్య కె.నాగేశ్వర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులను నైట్ వాచ్‌మెన్ స్థాయికి దిగజార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ.. 2016-17 విద్యాసంవత్సరంలో ప్రారంభించిన 700కు పైగా గురుకులాలు ఇప్పటికీ అద్దె భవనాల్లో, అరకొర వసతులతో కొనసాగుతుండటం దురదృష్టకరమన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా గురుకుల విద్యాసంస్థల్లోని విద్యార్థులకు వెంటనే మెస్ ఛార్జీలు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి జంగయ్య, చావ రవి, గురుకుల సంఘాల ఐకాస ఛైర్మన్ మామిడి నారాయణ, ప్రధాన కార్యదర్శి మధుసూదన్, తెలంగాణ ఉద్యోగుల ఐకాస ఛైర్మన్ మారం జగదీశ్వర్, టీఎన్‌జీవో ప్రధాన కార్యదర్శి ముజీబ్, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు, ఏఐఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కోల్‌కతాకు చెందిన ప్రసిద్ధ అహేలీ ఇప్పుడు హైదరాబాద్‌కు వచ్చింది!

హైదరాబాద్ (వాయిస్ టుడే) 29: అహేలీ మూడు దశాబ్దాలుగా ప్రామాణికమైన బెంగాలీ వంటకాలను అందిస్తో దుర్గాపూజ సమయంలో అతిథుల హృదయాలను గెలుచుకోవడానికి అన్ని విధాలుగా వెళ్లారు. ఈ సంవత్సరం అహేలి హైదరాబాద్‌లోని వ్యసనపరుల కోసం ఉత్తమమైన ప్రాంతీయ బెంగాలీ వంటకాలను అందిస్తుంది.

దుర్గాపూజ రోజులలో హైదరాబాద్‌లోని పీర్‌లెస్ హొటల్‌లో ఆహేలీకి ప్రత్యేక బెంగాలీ బఫేతో పాటు పెదవి విరిచే ఏ-లా-కార్టే ఐటెమ్‌లు ఉంటాయి. Aaheli మెనూలో దుర్గా పూజ కోసం కొత్త వంటకరులు ఉంటారు, ఇది Aaheli మాస్టర్ చెఫ్‌లచే పరిశోధించబడింది.

చెఫ్ కూడా ప్రామాణికమైన బెంగాలీ వంటకాలు చేయడానికి హైదరాబాద్‌కు వెళ్లారు. హైదరాబాదులోని పీర్‌లెస్ హొటల్‌లోని ఆహేలీలో ప్రత్యేక బెంగాలీ బఫే, లైవ్ కౌంటర్‌లతో కూడిన గొప్ప విందు మరియు పోస్టర్ బోడా (గసగసాల కట్‌లెట్), చనార్ (కాటేజ్ చీజ్) కట్‌లెట్, మౌరోలార్ పెయాజీ (చేపల వడలు), కుర్కురే ముర్గి (క్రిస్పీ చికెన్) వంటి స్టార్టర్‌లను కలిగి ఉంటుంది. (ఫ్రై) మరియు పులావ్‌తో పాటు మాచెర్ మాతా దియే దాల్ (చేపల తలతో పప్పు), ధకై భునా మాంగ్షో (బంగ్లాదేశ్ స్టైల్ మటన్), లాల్ లోంకా దియే ముర్గిర్ ఝోల్ (రెడ్ చిల్లీ చికెన్ గ్రేవీ), చింగ్రీ మలాకురీ (రొయ్యలు) వంటి ప్రధాన విస్తృతమైన డెజర్ట్‌ల మెను ద్వారా. దీనికి మించి ఎ లా కార్టే మెనులో బెంగాలీ చేపల రుచికరమైన మాచెర్ పతిశప్త, మోనోహొరి ముర్గి (కోడి), దాబ్ చింగ్రీ (లేత కొబ్బరితో వండిన రొయ్య),




ఠాకూర్ బారిర్ కోషా మాంగ్షో (రవీంద్రనాథ్ ఠాగూర్ గృహ శైలిలో వండిన మటన్), షోర్షే ఈలిష్ ( ఆవాలతో వండిన హిల్సా). "కోల్‌కతాలోని ఆహేలి దేశంలోని స్టార్ హొటల్‌లో ఉన్న మొట్టమొదటి బెంగాలీ ఫైన్ డైనింగ్ రెస్టారెంట్. అదే వంటకాలను మరియు నాణ్యతను హైదరాబాద్‌లోని వ్యసనపరులకు విస్తరించాలను కుంటున్నారు వంటకాల ఎంపిక ప్రామాణికమైన మరియు నిష్కళంకమైన బెంగాలీ ఆహారాన్ని అందించాలనే కోరికతో రూపొందించబడింది. , బెంగాల్ సంప్రదాయాలు మరియు సంస్కృతితో లోతుగా ప్రతిధ్వనించే సేవలతో, చెఫ్‌లు రవీంద్రనాథ్ ఠాగూర్ ఇంటివారు, మాజీ జమిందాత్ లేదా భూస్వాములు మరియు రాజ కుటుంబాలు అయిన ఠాకూర్‌బారి నుండి పరిశోధన మరియు అభివృద్ధిపై బలమైన ప్రాధాన్యతనిస్తారు. ఎ డైనెట్ నాసేజ్ క్యూరేజ్, పీర్‌లెస్ హియర్ & తినుబండారాలు అని రానీ నాగ్ అన్నారు.




## దేశ వ్యాప్తంగా ఇండియన్ ఆయిల్ రేస్..

శ్రీనగర్ నుండి ప్రారంభం కానున్న 2వ ఎడిషన్ రేస్..అక్టోబర్ 10న ప్రారంభం కానున్న అల్ట్రా సైక్లింగ్ రేస్.ఈ రేసు పూర్తి చేసిన వారందరికీ వరల్డ్ ఫేమస్ అల్ట్రా-5సైక్లింగ్ రేసు 'రేస్ అక్రాస్ అమెరికా'కు అర్హత..దేశవ్యాప్తంగా ప్రఖ్యాతి చెందిన ప్రముఖ ఇండియన్ ఆయిల్ రేస్ 'అల్ట్రా సైక్లింగ్ రేసు' రెండవ ఎడిషన్ జమ్మూ & కాశ్మీర్లోని అశ్రీనగర్ నుంచి అక్టోబర్ 10వ తేదీన ప్రారంభం కానుంది. ఈ రేసు భారత్ లోని కాశ్మీర్ నుంచి ప్రారంభమై దక్షినాది చివర తమిళనాడులోని కన్యాకుమారి వద్ద ముగుస్తుంది. ఈ రేస్ లో భాగంగా 3758 కి.మీల అసాధారణ దూరాన్ని పూర్తి చేయనున్నారు.



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ జయంతి సందర్భంగా భగత్ సింగ్ యూత్ అద్వర్యం లో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ ఎన్టీఆర్ సర్కిల్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పోలేపక అంజయ్య,సంతోష్ రెడ్డి ,గుంటుక శేఖర్ రెడ్డి, ఉదయ్ కుమార్ ,భూపాల్ రెడ్డి ,కిషోర్ ,అనిల్ గుప్తా ,యాకుబ్ ,ఐల్లయ్య ,సమయ్య ,జెమిని ,సురేష్ గౌడ్ ,ఆకాష్ ,వేణు ,బాలయ్య ,నిక్కీ ,సునీత పాల్గొన్నారు.

- ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)



కుషాయిగూడ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని ఆహ్వానిస్తున్న ఆలయ కమిటీ సభ్యుల దృశ్యం.

- ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

## నిరుపేదలకు ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 28(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం, 121కూకట్ పల్లి డివిజన్, సంగీత్ నగర్ కు చెందిన షేక్ వలి మహమ్మద్ తండ్రి షేక్ గులాం మహమ్మద్ కు ప్రమాదం కావడం వలన నిమ్స్ హాస్పిటల్ లో చేరి చికిత్స పొందుతున్నారు. వారి తండ్రి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ను సంప్రదించగ వారిచే ముఖ్యమంత్రి సహాయానిదికి దరఖాస్తు చేయించగా వారికి ఎలోసీ ద్వారా రూ. 70వేలు మంజూరు అయ్యాయి. బండి రమేష్ మరియు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు అట్టి చెక్కును షేక్ గులాం మహమ్మద్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, తూము వేణు, మేకల రమేష్, నయీమ్ పాల్గొన్నారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కు, వెంకటేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు.

# సనాతన ధర్మ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న బ్రాహ్మణలపై దాడులు చేస్తున్న వారి నుంచి బ్రాహ్మణ పూజారులకు రక్షణ కల్పించాలి

### అందేపల్లి కనకదుర్గ బ్రాహ్మణ సేవా సంస్థ వ్యవస్థాపకులు కుందేటి ప్రసాద్ శర్మ

రాం నగర్ :- సెప్టెంబర్ 28బీ( వాయిస్ టూ డే): సనాతన ధర్మ కోసం కృషి చేస్తున్న బ్రాహ్మణ పూజారుల పైన హిందు వ్యతిరేక శక్తులు జరుపుతున్న దాడుల నుంచి రక్షణ కల్పించాలని సనాతన ధర్మ పరిరక్షకులు, అందేపల్లి కనకదుర్గ బ్రాహ్మణ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కుందేటి ప్రసాద్ శర్మ కోరారు. శనివారం వారసిగూడ లోని సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ సంఘం తరఫున 13 సంవత్సరాలుగా సనాతన ధర్మం ప్రకారం నగరంలోని బ్రాహ్మణ కుటుంబలకు పితృ పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అయితే ఈ కార్యక్రమాల వల్ల తమకు ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆరోపిస్తూ తమ చుట్టుపక్కల వారు తమ పైన ఈనెల 26న తేదీన దాడి, దౌర్జన్యం చేశారని తెలిపారు. తాము ఇక్కడ క్షుద్ర పూజలు చేయలేదని కేవలం హిందూ ధర్మ ప్రకారం బ్రాహ్మణ కుటుంబముకులకు పూజలు చేయడం చూసి హిందూ వ్యతిరేక శక్తులు కావాలనే తమను ఇబ్బందులు గుర్తిస్తున్నారని వీరించి తమకు రక్షణ



కల్పించాలని కోరారు. అంతేకాకుండా తమ ఇంటిని , కార్యాలయాన్ని కూల్చి వేయిస్తామని వెరీ స్మట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాహ్మణుల ఇంటిలో ఎవరైనా చనిపోతే వారు తమ ఇండ్లలో వారికి పితృ పూజలు చేయరని చెప్పారు. వారికోసం నగరంలో అనేక పూజా నిర్వహణ సంస్థలు ఉన్నాయని అందులో తనది ఒకటని ప్రసాద్ శర్మ తెలిపారు. తాము చేసేది క్షుద్ర పూజలు కాదని వాటివల్ల ఎవరికి ఎలాంటి ప్రాణస్టం అని ఇతని ఇబ్బందులు గాని తలెత్తవని గమనించాలని ఆయన సూచించారు. అయితే ఎవరైతే పితృ పూజలు చేయించుకుంటారో వారు తమ వద్దకు వచ్చి వారి కి సంబంధించిన పితృ పూజలు చేయించుకుని పేద బ్రాహ్మణులకు అన్నదాన కార్యక్రమం సేవా కార్యక్రమాలు చేస్తారని ఆయన తెలిపారు. ఇతర కుల స్తులు తమ పితృ పూజలను తమ ఇండ్లలో లేదా, తమ ఇంటి ముందు టెంట్లు వేసుకొని చేసుకుంటారని చెప్పారు. బ్రాహ్మణులు అలా చేసుకోరని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కానీ తాము చేసే ఈ కార్యక్రమాలపై కొంతమంది తమపై కక్ష గట్టు కార్యక్రమాలు నిర్వహించకుండా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తూ తమ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాము బ్రాహ్మణ వృత్తిపైన ఆధారపడి జీవిస్తున్నామని తనతో పాటు పలువురు పేద పూజారులకు ఉపాధి కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. తమపై దాడి చేసిన వారి పైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు, తూర్పు మండలం అడిషనల్ డీసీపీ నర్సయ్యకు కూడా తెలియజేశామని ప్రసాదు శర్మ తెలిపారు. తమకు జరుగుతున్న అన్యాయం పైన సనాతన ధర్మ పరిరక్షణ సంస్థలు, హిందూ ధర్మం పరిరక్షణ సంఘాలు హిందువులందరూ తమకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ సంఘం నాయకులు పిల్లలమర్రి శేషగిరిరావు, తుమ్మనూరి శ్రీధర్ తదితరు పాల్గొన్నారు.

## ఘనంగా కోటకోన వంశి రెడ్డి జన్మదిన వేడుకలు



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 28(వాయిస్ టుడే): కూకట్పల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సి బి సి ఐ డి కాలనీ లో ప్రముఖ వ్యాపారవేత్త కోటకోన వంశి రెడ్డి నివాసంలో జన్మదిన సందర్భంగా . బీజేవైఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి క్రాంతి కుమార్ మరియు టిడిపి నాయకులు నాగేష్ భాస్కర్ లు శాలువా కప్పి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిఖిల్, శరత్ పాల్గొన్నారు.



## బోడుప్పల్ కార్పొరేషన్‌లో పలు అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమాలు

### పాల్గొన్న మేయర్ అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు.

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 28 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపిల్ కార్పొరేషన్ పరిధిలో 1.71 కోటి డెబై ఒకటి లక్షల నిధులతో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు చేసిన మేయర్ అజయ్ కుమార్ యాదవ్, శనివారం రోజున బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్. వారితోపాటు డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిశోర్ గౌడ్, కమీషనర్, స్థానిక కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. 23వ డివిజన్ లో నందలి మల్లయ్య నగర్ నాలా నుండి వాసవి నగర్ వరకు సిసి రోడ్డు నిర్మాణ శంకుస్థాపన,1వ డివిజన్ నందలి క్రాంతి కాలనీ రోడ్ నెం. నుండి ద్వారకా నగర్ వరకు డ్రైనేజీ నిర్మాణ శంకుస్థాపన,3వ డివిజన్ లోని జి జి గార్డెన్ ఎదురుగా నుండి హరిత హరమ్ కాలనీ గణేష్ మండపం వరకు సిసి రోడ్డు , ఫ్యూషన్ జిమ్ నుండి ఆర్టీసీ కాలనీ వాటర్ ట్యాంక్ వరకు సిసి రోడ్డు నిర్మాణ శంకుస్థాపన, 3వ మరియు 4వ డివిజన్ లో శుభోదయ కాలనీ మెయిన్ రోడ్ నుండి కృష్ణ నగర్ వరకు సిసి రోడ్ నిర్మాణ శంకుస్థాపన, 4వ డివిజన్ లో అనఘపురి కాలనీ రోడ్ నెం. 4 లోని ప్లాట్ నెం. 17 ధర్మారెడ్డి ఇంటి నుండి శ్రీరాములు ఇంటి వరకు మరియు వివేక్ నగర్ కాలనీ లో డ్రైనేజీ మరియు లెక్చరర్స్ కాలనీ మెయిన్ రోడ్ నుండి అకాడమీ హైట్స్ స్కూల్ , వివేకానంద కాలనీ స్ట్రీట్ నెం. 4&6 , శ్రీ లక్ష్మి నగర్ కాలనీ డిజిపి ఆఫీస్ నుండి ఎక్స్టెన్షన్ రోడ్ వరకు, శివ గణేష్ కిరణం నుండి చివరి వరకు సిసి రోడ్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొన్నారు.



## బోడుప్పల్ వక్ఫ్ బోర్డు భాదితుల పరిష్కార మార్గం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 28 మేడిపల్లి : సంవత్సరాలుగా మేడ్చల్ నియోజకవర్గంలోని బొడుప్పల్ మరియు ఘట్కేసర్ ప్రాంతాల్లోని వక్ఫ్ బోర్డు అరాచక ఉత్తర్వుల వల్ల ఇబ్బందులు పడుతున్న 15 వేల కుటుంబాల గోస చిరుదీపంగా వచ్చిన వక్ఫ్ చట్ట సవరణ కొరకు ఏర్పాటు చేసిన జేపీసి బోర్డు చైర్మన్ జగదాంబిక పాల్ మరియు కమిటీ సభ్యులను మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ తో కలిసి మరొక సారి విన్నవించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి...ఈ సందర్భంగా ఆయన వారికి సమస్య తీవ్రతను తెలిపిన క్రమంలో దేశవ్యాప్తంగా ఇదే విధమైన వక్ఫ్ బోర్డు బాధితుల కన్నీటి గాథలను తమ కమిటీ ఇచ్చే నివేదికలో పేర్కొని వారందరికీ తప్పక అతి త్వరలోనే న్యాయం చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది అని తెలిపారు.



## మధుయాష్కీగౌడ్‌కు కార్యకర్తల ఘన స్వాగతం

ఎల్బీనగర్ సెప్టెంబర్ 28( వాయిస్ టుడే): విదేశీ పర్యటనను ముగించుకుని నగరానికి వచ్చిన టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ కి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శనివారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో ఎయిర్ పోర్టుకు వచ్చిన వారు.శాలువాలు కప్పి, పుష్ప గుచ్ఛాలు అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇటీవలి అమెరికా పర్యటనలో భాగంగా అక్కడ ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ప్రతినిధులతో కలిసి ఏర్పాట్లు చేసేందుకు మధుయాష్కి గౌడ్ కూడా అమెరికా వెళ్ళిన విషయం తెలిసిందే. రాహుల్ గాంధీ గారితో పాటు పలు సభలు, సమావేశాలలో పాల్గొన్నారు. ఆ తర్వాత లండన్ వెళ్లిన మధుయాష్కీగౌడ్ 'సౌత్ ఏషియన్ స్టడీస్ ఆఫ్ లండన్ యూనివర్సిటీ' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల ప్యానల్ మీటింగ్ లో కేంద్ర విదేశాంగ శాఖ మాజీ మంత్రి సల్మాన్ కుర్షిద్, సీడబ్ల్యూసీ మెంబర్ గురుదీప్ సింగ్ సప్పల్ లతో కలిసి పాల్గొన్నారు. లండన్ నుంచి నేరుగా హైదరాబాద్ కు వచ్చారు. ఈ క్రమంలో ఎయిర్ పోర్ట్ నుంచి భారీ కాన్వాయ్ తో బంజారాహిల్స్ లోని ఇంటికి చేరుకున్నారు.



## అండర్ 17 కబడ్డీలో సత్తా చాటిన కేర్ మోడల్ హై స్కూల్ విద్యార్థులు

నల్లకుంట, సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే): తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో నల్లకుంటకు చెందిన కేర్ మోడల్ హై స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. హైదరాబాద్ డిస్టిక్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 68వ కబడ్డీ , కో కో టోర్నమెంట్ 2024-2025 కాచిగూడలో నిర్వహించింది. ఈ పోటీల్లో అండర్ 14 మరియు 17 సంవత్సరాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా నగరంలో ఉన్న ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద ఎత్తున హుత్సహంగా పోటీల్లో పార్టిస్పేట్ చేసారు. ఈ పోటీల్లో నల్లకుంట కు చెందిన కేర్ మోడల్ హై స్కూల్ విద్యార్థులు అండర్ 17 కబడ్డీలో 3వ స్థానంలో మరియు అండర్ 14లో 3వ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా గెలుపొందిన టీమ్ లకు విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి బహుమతులను అందజేశారు. కప్ తో పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు కేర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆవుల పద్మ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రవేట్ సమస్యల పరిష్కారానికి రోడ్ల విస్తరణతోనే ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 28(వాయిస్ టుడే) నియోజకవర్గ పరిధిలోని ట్రాఫిక్ సమస్యలతో ప్రతిరోజు ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఐడీఎల్ కంపెనీ వాళ్ళు రోడ్డు విస్తరణ పనులను అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కైతలాపూర్ నుండి హైటెక్ సిటీ వెళ్లే రహదారి రోడ్డు విస్తరణ కోసం మట్టంవారి సహాయంతో జిహెచ్ఎంసి అధికారులు, పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ హైటెక్ సిటీ వెళ్లే రహదారిలో నిత్యం ట్రాఫిక్ జాంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రోడ్డు విస్తరణ చేయాలని, మట్టం వారి సహాయంతో 100 ఫీట్ల రోడ్డును ఏర్పాటు చేసుకున్నట్లయితే ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని ఎమ్మెల్యే అన్నారు. అందులో భాగంగానే 100 ఫీట్ల రోడ్డును పనులు చేయడానికి గత ప్రభుత్వం రూ.10 కోట్ల నిధులతో మంజూరు వెడల్పు చేయుటకై మఠం వారు జిహెచ్ఎంసి కి కావలసిన స్థలాన్ని ఇవ్వడానికి అంగీకరించారని తెలిపారు. కానీ ఐడియల్ కంపెనీ వారు రోడ్డు వెడల్పు చేయకుండా అడ్డుకుంటున్నారని సోమవారం వరకు ఐడియల్ అధికారులు రోడ్డు వెడల్పు పనులకు సహకరించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్ బాబురావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరిలో అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి లో స్థానిక 27 వ వార్డ్ పలు అభివృద్ధి కార్యాక్రమాలకు భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. 27 వ వార్డు లో సిసి డ్రైన్,సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి మిగతా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే గతంలో మాజీ ఎంఎల్ఏ ఫైళ్ల మోసపూరిత వాగ్దానం తో ముస్లింలకు పాత జిల్లా గ్రంధాలయం మైనార్టీ కమీటి హాల్ గా ప్రకటిస్తున్న అని అబద్ధపు హామీ ఇచ్చి ముస్లింలకు మోసం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గత ఎమ్మెల్యే నామ మాత్రపు పత్రం ఇచ్చి మున్సిపాలిటీ కమిషనర్ కి ఇచ్చి కమేటి హాల్ వాడుకలోకి తెచ్చుకోవాలని దొంగ హామీ ఇచ్చారు. ఇలా గత ప్రభుత్వాల తప్పిదాలు ఖండించి త్వరలో మేము మైనార్టీలకు కమేటి హాల్ గా ప్రకటించి వారికి కానుకగా ఇస్తామని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక వార్డ్ కౌన్సిలర్లు నజిమసలాఉద్దీన్..మున్సిపాలిటీ చేర్మెన్ పోతం శెట్టి వెంకటేష్. కమిషనర్, కౌన్సిలర్లు పోత్నక్ ప్రమోద్ కుమార్,కైరం కొండ వెంకటేష్,నాయకులు మజర్, చిక్కుల వెంకటేష్,బెండే శ్రీకాంత్,సన్నీ,స్థానిక వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవీణ్ కుమార్ గౌడ్‌ను సన్మానించిన.. కాంగ్రెస్ నాయకులు రాజనాల శ్రీహరి



వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 28: రైస్ మిల్లర్ అసోసియేషన్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పెద్ది ప్రవీణ్ కుమార్ గౌడ్ ను శనివారం నాడు గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి ఘనంగా సన్మానించారు. రాజనాల శ్రీహరి వెంట కూనూరు వాసుదేవ్ ఉన్నారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ గౌడ్ గతంలో బీసీ కుల సంఘాల సలహాదారులుగా పనిచేశారు. ప్రస్తుతం వరంగల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేస్తూ మరియు క్రీడా సంఘాలకు సలహాదారులుగా అనేక సేవలు అందిస్తున్నారనీ ప్రవీణ్ కుమార్ గౌడ్ ను రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు అసోసియేషన్ బాధ్యులను ఈ సందర్భంగా అయన అభినందించారు.

# కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్‌లో వరల్డ్ హార్ట్ డే వేడుకలు

### ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టులకు ఉపయోగపడే కేస్ బేస్డ్ ఓ సి టి పుస్తకావిష్కరణ



హైదారాబాద్:- సెప్టెంబర్ 28బీ( వాయిస్ టూ డే): మనం ఎక్కువ కాలం జీవించాలంటే ఎక్కువ దూరం వాకింగ్ చేయాలని, ప్రతిరోజు 30 నిమిషాల సాధారణ ఎక్సర్సైజ్ తో పాటు పౌష్టికాహారం తీసుకుంటూ ఒత్తిడి లేని జీవితం గడిపితే గుండె సంబంధ సమస్యల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త పడవచ్చని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ కార్డియాలజీ హెచ్ ఓ డి, కార్డియో థోరాసిక్ సర్జన్, సీనియర్ ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శ్రీధర్ కస్తూరి తెలిపారు. శనివారం కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ లో వరల్డ్ హార్ట్ డే వేడుకలు నిర్వహించడంతోపాటు డాక్టర్ శ్రీధర్ కస్తూరి రాసిన ఓ సి టి( వన్ పోర్టల్ వేవ్ దే కెన్ యాక్సిస్ ఏ టు జెడ్), ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టులకు ఉపయోగపడే ప్రొసీజర్ లిటరేచర్ పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ కస్తూరి మాట్లాడుతూ కార్డియో వాస్కులర్ డిసీజ్ కారణంగా ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 20.5 మిలియన్ల మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. చెడు ఆహారపు అలవాట్ల కారణంగా ఆరు మిలియన్ల మరణాలు సంభవిస్తున్నాయని, ప్రతి ఒక్కరి జీవితంలో డైట్ కీలక పాత్ర పోషిస్తుందని, ఎల్ డి ఎల్ కొలెస్ట్రాల్ పెరగకుండా చూసుకోవాలని సూచించారు. తరచూ హెల్త్ చెకప్ లు చేసుకోవడం ద్వారా గుండె జబ్బులను ముందుగానే గుర్తించి సరైన చికిత్స తీసుకోవడం వల్ల జీవిత కాలాన్ని పొడిగించుకోవచ్చని ఈ సందర్భంగా తెలిపారు.

ఆరోగ్యంగా ఉండడానికి మంచి నిద్ర చాలా ముఖ్యమని స్మోకింగ్, ఆల్కహాల్ కు దూరంగా ఉండాలని సూచించారు. గైడెడ్ యాంజియో ప్లాస్టి ద్వారా 50 శాతం స్టంట్ త్రాంబోసిస్ తగ్గుతుందని, మళ్లీ వచ్చే అవకాశాలు తగ్గుతాయని, ఈ బుక్ ముఖ్యంగా ఇంటర్నేషనల్ కార్డియాలజిస్టులకు ఉపయోగపడే విధంగా రాశానని ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ కస్తూరి తెలిపారు. ఎలా ప్రొసీజర్ చేయాలి, సైంటిఫిక్ లిటరేచర్ రక్తనాళాల్లో బ్లాక్ ఎలా ఉంది క్యాల్షియం లాక మరేదైనా నా ఎంత పొడవున ఉంది, ఎంత డయామీటర్, ఏ సైజు స్టంట్ వేయాలి స్టంట్ ఇంప్లాంట్ తర్వాత ఎక్స్పాండ్ అయ్యిందా లేదా అనే విషయాలను బుక్ ద్వారా తెలుసుకోవచ్చు. అనంతరం వార్ల్డ్ హార్ట్ డే సందర్భంగా కేక్ కట్ చేసి కార్డియాలజీ విభాగంలో పనిచేసే సీనియర్ ఇంటర్నేషనల్ కార్డియాలజిస్టులు డాక్టర్ శైలేందర్ సింగ్, డాక్టర్ ఎస్ విజయ్ కుమార్ రెడ్డి, డాక్టర్ ఆర్ రాజారాం, డాక్టర్ సందీప్ జనార్దన్, కార్డియో థోరాసిక్ సర్జన్ నరసింగరావు, కార్డియాలజిస్ట్ డాక్టర్ డి లింగస్వామి, అసోసియేట్ కార్డియాలజిస్టులు డాక్టర్ ప్రణయ్, డాక్టర్ కావ్య, డాక్టర్ పార్థసారథి, డాక్టర్ హిమాంచు భాటియా లను కిమ్స్ హాస్పిటల్ సి ఓ ఓ సుధాకర్ జాదో ప్రత్యేకంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వివిధ విభాగాలకు చెందిన డాక్టర్లతో పాటు జీఎం చందర్ తదితరులు పాల్గొన్నారు.




## బుచ్చమ్మ మరణాన్ని హైడ్రాపై టిఆర్ఎస్ బిజెపి నాయకులు శవ రాజకీయాలు చేస్తున్నారు

### కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ధ్వజం

కూకట్ పల్లి, సెప్టెంబర్ 28(వాయిస్ టుడే): కూకట్ పల్లిలో నిన్న మరణించిన బుచ్చమ్మ మరణాన్ని అడ్డుపెట్టుకొని హైడ్రా మీద స్థానిక టిఆర్ఎస్ బిజెపి నాయకులు చేస్తున్నది నిజంగా శవ రాజకీయాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు ప్రభుత్వ స్థలాల్లో చెరువుల్లో ఇళ్ళు నిర్మిస్తే తప్పకుండా కూల్చివేతలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారని, బుచ్చమ్మ లాంటి పేద ప్రజలను అడ్డంపెట్టుకుని కొందరు నాయకులు రాజకీయం చేస్తున్నాయన్నారు. గత పది ఏళ్లలో నియోజకవర్గంలో చెరువులు కుంటలు ప్రభుత్వ స్థలాలు కబ్జా కావడంలో స్థానిక ప్రజాప్రతినిధి ప్రమేయం తప్పకుండా ఉందన్నారు. తన తప్పులు ఎక్కడ బయటపడతాయోన్న భయంతో పేద ప్రజల మరణాన్ని కూడా అడ్డుపెట్టుకుంటున్నారని రమేష్ విమర్శించారు. అసలు నోటీస్ ఇవ్వకుండానే ఇల్లు కూలుస్తామని చెప్పకుండానే బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకోవడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. దీని వెనక మరేదైనా కారణాలు ఉన్నాయేమో తెలుసుకోవాల్సి ఉందన్నారు. బుచ్చమ్మకు తన ఇల్లు కూలుస్తామని ఎలాంటి నోటీస్ ఇవ్వలేదని స్వయంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారన్నారు. ఆమె మరణంపై రమేష్ విచారం వ్యక్తం చేశారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంటే ఓర్వలేకనే కొందరు హైడ్రాపై విషం చిమ్ముతున్నరన్నారు. చెరువులను ఆక్రమించి షెడ్లు నిర్మించి అద్దెల రూపంలో కొందరు ధనవంతులు లబ్ధిపొందుతున్నారని, నగర ప్రజలకు భవిష్యత్తులో నీటి అవసరాలు తీరాలంటే కచ్చితంగా సహజ వనరులను రక్షించుకోవాల్సి ఉందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తుందోనన్న ఈర్ష్య తోనే టిఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని రమేష్ విమర్శించారు. తన రాజకీయ భవిష్యత్తు అవసరాల కోసమే కొందరు నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. పేదోళ్లకు అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ జెండానే అన్నారు. నివాసం కోల్పోయిన వారికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయిస్తుందన్నారు. సీఎం చేపట్టబోయే పథకాలన్నీ పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగానే కొనసాగుతాయన్నారు. హైదరాబాద్ లో కొందరు నాయకులు చేస్తున్న విమర్శలపై ఆయన బాలానగర్ లోని పార్టీ కార్యాలయంలో శనివారం ఈ మేరకు వీడియో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, జ్యోతి, లక్ష్మయ్య, నరసింహ యాదవ్, సుధాకర్, టైగర్ యాదగిరి, జమీర్, ఆయాజ్, అస్లాం, అరుణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలను భయపెట్టే విధమైన చర్యలు బుచ్చమ్మ ఆత్మ హత్య చేసుకోవడం భాదాకరం

### మాజీమంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే కృష్ణారావు



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 28(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావుతో కలిసి కూకట్ పల్లి యాదవ బస్తీలో ఉంటున్న బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకోవడంతో వారి ఇంటికెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ మేరకు అనంతరం గాంధీ ఆసుపత్రికి వెళ్లి పోస్టుమార్టం వద్ద మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావుతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పాల్గొన్నారు. ఈ మాట్లాడుతూ ఇటీవల హైడ్రా సిబ్బంది వచ్చి నల్ల చెరువులో 16 షెడ్లని కూల్చారని, ఆ 16 షెడ్ల వాళ్ళు కూడా సమయం ఇప్పిస్తే మేము ఖాళీ చేస్తామని చెప్పినా వినకుండా వారి షెడ్లను కూల్చారని, ఇవన్నీ ప్రత్యక్షంగా చూసిన బుచ్చమ్మ అలాగే పక్కన ఉన్నవాళ్లను భయభ్రాంతులకు గురిచేశారని, బుచ్చమ్మ వారి కూతుర్లకు ఇచ్చిన ప్లాట్లు భవనాలు నిర్మించుకున్నారని, వాటిని కూడా కూడా కూలుస్తారని బుచ్చమ్మ భయపడి ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. అదేవిధంగా మేము ఒకటే అడుగుతా ఉన్నామని ముఖ్యమంత్రి మీరు హైడ్రా కమిషనర్ కూలుస్తున్నందుకు ఆయనను పొగిడి ప్రజలను ఇంకా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. హైదరాబాదులో ఉన్న చెరువులను కాపాడాలనుకుంటే చెరువులన్నిటిని సర్వే చేయించి హైదరాబాదులో ఉన్న ప్రజా ప్రతినిధులందరికీ సమాచారం ఇచ్చి ఏ విధంగా ప్రజల అందరికీ వివరించి ఒప్పించి చేయాలనీ, ఈ విధంగా చేసి ఆత్మహత్య చేసుకునే విధంగా చేయడం సమంజసం కాదన్నారు. ఇకముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని బుచ్చమ్మ వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# గచ్చిబౌలి డివిజన్ పరిధిలో స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి : పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి సోఫా కాలనీ వాసులకు స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను చేపట్టాల్సిన అభివృద్ధి పనుల పై పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా గోపన్ పల్లి సోఫా కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినదుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని, అదేవిధంగా కాలనీ లో అంపూర్తిగా మిగిలిన సీసీ రోడ్డను వేయాలని, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని, విధి దీపాల వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గాంధీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ త్వరలోనే సోఫా కాలనీ లో పర్యటిస్తానని, సోఫా కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామన, త్వరలనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని రోడ్ల ను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులు వెంటనే చేపట్టి మంచి నీటి సరఫరా లో అంతరాయం లేకుండా మెరుగైన మంచినీటి సరఫరా చేయాలని, అవసరమున్న చోట మంచి నీటి సరఫరా సమయం పెంచాలని , తక్కువ ప్రెజర్ తో వచ్చే చోట తగు చర్యలు తీసుకోవాలని, ఎమ్మెల్యే గాంధీ జలమండలి అధికారులకు తెలియచేసారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేసారు . అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. .ఈ కార్యక్రమంలో మంత్రి ప్రగడ సత్యనారాయణ, వేణు గోపాల్ రెడ్డి, గోపన్ పల్లి సోఫా కాలనీ వాసులు గురువయ్య, లాల్సింగ్ నాయక్, కిరాణం రాజు, బుజ్జిబాబు, హరీష్, భద్రు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో పాల్పంచుకుంటూ ప్రజల చైతన్యం చేస్తున్న జర్నలిస్ట్ శేక్ హమీద్ పాషకు గౌరవ డాక్టరేట్ ప్రదానం రావడం ఆనందదాయకం

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి) :- ప్రజాసేవలో పాల్పంచుకుంటూ అటు ప్రజలకు ఇటు ప్రభుత్వానికి వారిదిగా ఉంటూ ప్రజల చైతన్యం చేస్తున్న జర్నలిస్టు షేక్ అమీద్ పాషకు గౌరవ డాక్టరేట్ సంతోషకరం. కాగా భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ డైరెక్టర్ శేక్ హమీద్ పాష ను గౌరవ డాక్టరేట్ వరించింది. గత 20సంవత్సరాలుగా జర్నలిస్ట్ గా కొనసాగుతూనే సామాజిక సేవారంగంలో తాను చేస్తున్న కృషిని గుర్తించి తమిళనాడుకు చెందిన ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ ఆయనను గౌరవ డాక్టరేట్ తో సత్కరించింది. శనివారం తమిళనాడులోని హెూసూర్ లో నిర్వహించిన కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రతినిధులు ఆయనకు గౌరవ డాక్టరేట్ అందజేశారు. ఈ సందర్భంగా హమీద్ పాష మాట్లాడుతూ తాను చేసిన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అందజేయడం ఆనందంగా ఉంది అన్నారు. ఈ గౌరవ డాక్టరేట్ తన బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు. ప్రజలతో మమేకమై పర్యావరణంతో పాటు విద్యార్థులకు,యువకులకు సిపిఆర్ మీద అవగాహన కల్పించి, రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి భవిష్యత్



తరాలకు మార్గదర్శకంగా నిలిచేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ ఫౌండర్ హెడ్ కోచ్ మాస్టర్ వి బాబు విజయన్, తమిళనాడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె ఏ మనోకరన్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డ్ జడ్జ్ డాక్టర్ జె హరిదాస్, వైదేహి ఇన్స్టిట్యూట్ ఆఫ్ కారిడాల్ సైన్స్ ప్రొఫెసర్ డాక్టర్ బి దుర్గాప్రసాద్ రెడ్డి, కెపిసిసి నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కేశవ ప్రసాద్, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్స్ తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ చేరాల ప్రకాష్, ఆల్ ఇండియా జర్నలిస్ట్ రైట్స్ పార్లమెంట్ ఫోరం ఢిల్లీ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



## కొమురవెల్లి తపాస్ పల్లి రిజర్వాయర్ నుండి యాదాద్రి ఆలేరు నియోజకవర్గం రాజపేటకు నీళ్లు విడుదల

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మండలం తపాస్ పల్లి రిజర్వాయర్ నుండి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం రాజపేట మండలానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నీటిని విడుదల చేశారు. ముందుగా తపాస్ పల్లి రిజర్వాయర్ ని సందర్శించి, ఆలయం నియోజకవర్గనికి వచ్చేటువంటి నాగపూర్ కాల్వ వద్ద నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ రైతులు, ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వేంకట రెడ్డి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఆలేరు నియోజకవర్గ రైతులు, ప్రజలందరి తరపున, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## వేంకటేశ్వర స్వామి ఆలయంలో అల్పాహార వితరణ పంపిణీ

వాయిస్ టుడే 28 : తొర్రూర్ పట్టణ కేంద్రంలోని కంటాయపాలెం రోడ్డులో గల స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శాశ్వత శనివార అల్పాహార ప్రసాద కైంకర్యా సేవలో భాగంగా ఈ శనివారం తొర్రూరు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రేగూరి వెంకన్న శ్రీదేవి దంపతులు వీరి శ్రీమతి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయానికి వచ్చిన భక్తులకు అల్పాహారం ప్రసాద వితరణ పంపిణీ చేశారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వీరి గోత్రనామాలచే అర్చన చేసి శుభాశీస్సులు అందజేశారు. అనంతరం రేగురి వెంకన్న శ్రీదేవి దంపతులను డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి స్వామి వారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోనగిరి శంకర్, చలువాది సత్యనారాయణ, ప్రతాపని వెంకటేశ్వర్లు, నాళ్ల అనసూయ కృష్ణమూర్తి, డాక్టర్ అనిల్ కుమార్ భూక్య ప్రియాంక, కోనే ప్రభాకర్, దామెర నరేష్, మాడుగుల రామ్మూర్తి, తమ్మి ఉపేందర్ రావ్, దారం ప్రసాద్, దొడ్డ శ్రీను, చౌడవరపు రాము, భాస్కర్ రాజు, మొగుళ్ళ రవీంద్రనాథ్, యాద వెంకటేశ్వర్లు, ఆర్ సి చంద్రమౌళి, వికాస తరంగిణి సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు.



## రెడ్డి ప్రజా ప్రతినిధుల సన్మాన కార్యక్రమంనకు హనుమాండ్ల. ఝూన్సీ-రాజేందర్ రెడ్డి ల కు ఆహ్వానం

తొర్రూర్ సెప్టెంబర్ 28 వాయిస్ టూడే: వచ్చే నెల 6 వ తేదిన హైదారాబాద్ శిల్ప కళా వేదిక లో జరిగే రెడ్డి ప్రజా ప్రతినిధుల సన్మాన కార్యక్రమాని కి రావాల్సింది గా పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ హనుమాండ్ల ఝూన్సీ-రాజేందర్ రెడ్డి ని మహబూబాబాద్ జిల్లా రెడ్డి జెఎసి తరపున,ఆహ్వానించడం-జరిగింది.కార్యక్రమం లో పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త అనుమాండ్ల తిరుపతిరెడ్డి,రెడ్డి జాగృతి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సరసాని సురేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ముద్దం విక్రమ్ రెడ్డి,రెడ్డి జాగృతి జిల్లా యూత్ విభాగం అధ్యక్షుడు సమ రాజవర్ధన్ రెడ్డి,ఆర్ఎస్ పిటి గౌరవ అధ్యక్షుడు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి ఆర్ఎస్ పిటి ప్రధాన కార్యదర్శి ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి,తొర్రూర్ మాజీ సర్పంచ్ చాపల బాపురెడ్డి,ఆర్ఎస్ పిటి సహాయ కోశాధికారి రావుల అనిల్ రెడ్డి,వెంకట్ రెడ్డి,అనుమాండ్ల ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

## రేషనలైజేషన్ జీవో 25 వెంటనే సవరించాలి

### యూఎస్పిసి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన



వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: ఉపాధ్యాయుల సర్దుబాటు కోసం ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 25 ను వెంటనే సవరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి రాష్ట్ర స్టీరింగ్ కమిటి సభ్యులు టి.లింగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్టీరింగ్ కమిటి సభ్యులు లింగారెడ్డి మాట్లాడుతూ 2021 ఆగస్టులో ఇచ్చిన జీవో నెంబర్ 25 కు వచ్చిన వ్యతిరేకత దృష్ట్యా వెనక్కి తీసుకొని తిరిగి నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ ఇప్పుడు అదే జీవోను అమలు చేయాలని కోరుతూ ప్రభుత్వ ఒక మెమో విడుదల చేయడం అన్యాయమని దీనివల్ల ప్రభుత్వ పాఠశాలలు నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరూ ఉపాధ్యాయులను నియమించాలని, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని, ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1:20 గా మార్చాలని అన్నారు. మరో రాష్ట్ర కమిటి సభ్యులకి సోమశేఖర్ మాట్లాడుతూ బదిలీ కాబడి రిలీవ్ కానీ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని సర్దుబాటు కంటే ముందే అట్టి ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని అన్నారు. అలాగే మరో రాష్ట్ర కమిటీ సభ్యులు రావుల రమేష్ మాట్లాడుతూ ఇంగ్లీష్ మీడియం మరియు తెలుగు మీడియం వేర్వేరుగా గుర్తించి ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని కోరారు. నిరసన ప్రదర్శన అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. నిరసన కార్యక్రమంలో విద్యా సంఘాల పోరాట కమిటీ హనుమకొండ జిల్లా బాధ్యులు పెండెం రాజు, సత్యనారాయణ, కట్కూరి శ్రీనివాస్, జి.ఉప్పలయ్య బి.ఆంజనీదేవి, సుమ, ఎం.రాజ్ కుమార్ రాజయ్య సమ్మిరెడ్డి, కిరణ్ కుమార్, కే.మోజెస్, శ్రీనివాస్, గోవర్ధన్, శ్రీనాథ్, అజయ్, సిఎస్ఆర్ మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 28: ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు లో జరిగిన ప్రత్యేక ప్రజవాణి కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారదా జిల్లా వైద్య ఆరోగ్య అధికారితో కలసి కలెక్టర్ దివ్యాంగులు, వయోవృద్ధుల నుండి స్వయంగా వినతులు స్వీకరించారు. ఈ గ్రీవెన్స్ లో మొత్తం 13 దరఖాస్తు లు రాగా, 4 డిఆర్డీఓ ,8 రెవిన్యూ , ఒకటీ పౌరసరఫరాల శాఖల కు చెందిన అర్జీలను సంబంధిత అధికారులకు సిఫారసు చేస్తూ సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రత్యేక ప్రజావాణి కలెక్టర్, కలెక్టర్ ఏవో శ్రీకాంత్, జిల్లా ఉపాధి కల్పన అధికారి ఉమారాణి, డిఆర్డీఓ ఏవో పరమాత్మ పాల్గొన్నారు.



## పాఠశాల విద్యార్థులకు సైకిల్స్ పంపిణీ చేసిన దాతలు

వరంగల్ ( వాయిస్ టుడే) సెప్టెంబర్ 28: వరంగల్ నగరం లోని గిర్మాజీ పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పేద విద్యార్థులు పాఠశాల కు వచ్చి వెళ్ళడానికి ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల కు నగరానికి చెందిన దాతలు చకిలం అవినాష్ మరియు వై జయంత్" ఏ .జె. పెడల్స్ "సంస్థ తరఫున తల్లిదండ్రులు లేని పేద విద్యార్థిని విద్యార్థులకు శనివారం నాడు ఈ సైకిళ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక మట్టేవాడ స్టేషన్ హౌస్ ఆఫీసర్ %%. గోపి హాజరయ్యారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు ఆర్థికపరంగా పేదలే కానీ, మేదస్సులో ఎంతో ధనికులని, అన్ని అవసరాలు,సౌకర్యాలు కల్పిస్తే సమాజాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేవారు వీరే నని,ఎందరో మహానుభావులు ప్రభుత్వ పాఠశాలలో చదివే ఎంతో ఉన్నత స్థానాలకు ఎదిగారని అయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి. నాగమణి ఎం భూపాల్ బుచ్చి రెడ్డి సరోజినీ దేవి జే.రాజు,మహమ్మద్ అప్సర్, రమాదేవి , సంపత్ కుమార్, శకుంతల దేవి, జ్యోతి, ఉమాదేవి, రమాదేవి, సురేష్ తదితరులతో పాటు పత్రిక ప్రతినిధులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసిన మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్

వాయిస్ టుడే తొర్రూర్ 28: తొర్రూరు మండల కేంద్రంలో అంబెడ్కర్ నగర్ కి చెందిన హమాలీ కార్మికుడు నకరకంటి భద్రయ్య (51) ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించాడు.పేద కుటుంబానికి సహాయంగా తొర్రూరు మాజీ జడ్పీటీసీ, జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ 50కిలోల బియ్యాన్ని అందజేశారు . ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మంగళపల్లి కృష్ణమూర్తి, స్వామి,భారస పట్టణ ఉపాధ్యక్షులు రాయిశెట్టి ఉపేందర్ ముఖ్యనాయకుల పల్ల వెంకన్న, యాకయ్య, యాదగిరి మురళి, రవి,కృష్ణ,యువజన నాయకులు, రాజశేఖర్,రాజు,రమేష్, యాకన్నా,నాగరాజు, భరత్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశాస్త్రీయమైన రేషలైజేషన్ నిబంధనలు మార్చాలి

### ఎస్టియూ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి

వాయిస్ టుడే 28 తొర్రూరు రూరల్: పాఠశాలల్లో ప్రవేశపెట్టిన ఆశాస్త్రీయమైన రేషలైజేషన్ నిబంధనలు మార్చాలని ఎస్టియు టిఎస్ మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి డిమాండ్ చేశారు, శనివారం రాష్ట్ర జాక్టో పిలుపు తొర్రూరు మండలంలోని హరిపిరాల హైస్కూల్లో జీవో ఎంఎస్ నెంబర్ 25కి వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు, విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను నియమించడం సరైనది కాదన్నారు, ఆశాస్త్రీయమైన రేషలైజేషన్ నిలిపివేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి, వెంకటేశ్వరరావు, అనురాధ, ఉపాధ్యాయులు రవి, మధుకర్, రాజేశ్వర్, కుమార్, సంపత్, చంద్ర ప్రకాష్ , మహేందర్ ఆంజనేయులు, పిడి రాజు, నిమ్మల రవి, జి శ్రీనివాస్ , దర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు అండగా ఉంటా..

## కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంఛార్జ్-ఝూన్సీ-రాజేందర్ రెడ్డి

తొర్రూర్ సెప్టెంబర్ 28 వాయిస్ టూడే: పాలకుర్తి నియోజక వర్గం లోని కాంగ్రెస్ పార్టీ కుటుంబాల కు అన్ని విధాలు గా అండ గా ఉండి ఆదు కుంటామని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజక వర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝూన్సీ-రాజేందర్ రెడ్డి తెలియ చేశారు.గురువారం తొర్రూర్ మాజీ సర్పంచ్,కాంగ్రెస్ నాయకుడు పెదగాని సోమయ్య జ్వరం తో హాస్పిటల్ లో చికిత్స పొంది ఇటీవల ఇంటి కి రాగా,కాంగ్రెస్ నాయకులు,మున్సిపాలిటీ కొ-ఆప్షన్ సభ్యుడు జలకం శ్రీనివాస్ కూతురు ఇటీవల ప్రమాదం జరిగి గాయాల పాలై చికిత్స పొంది ఇంటి కి రావడం తో కుటుంబాల ను సందర్శించి వారి ని పరామర్శించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.,నియోజక వర్గం లోని కాంగ్రెస్ పార్టీ కార్య కర్తల కు కంటి కి రెప్ప లా కాపాడు కుంటానని తెలియ చేశారు.బాధిత కుటుంబాల కు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందే విధం గా కృషి చేస్తామన్నారు.కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,మొగుళ్ళ అశోక్ గౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జీనుగ సురేందర్ రెడ్డి కౌన్సిలర్ లు భూసాని.రాము, నర్ముట్టి.గజానంద్,కాంగ్రెస్ నాయకులు కందాడి అచ్చిరెడ్డి, మెరుగు.మల్లేశంగౌడ్, ధరావత్.సోమన్న, గంజి.దేవేందర్-రెడ్డి, ఎం.సాయిరాంగౌడ్, తాళ్లపల్లి.బిక్షంగౌడ్, ధర్మారపు.మహేందర్, వెంకన్నయాదవ్, రాజేష్-యాదవ్, అభిరాంనాయక్, జలగం.వెంకన్న, సాయిమల్లు, ఎనగంటి.రమేష్, తదితరులు పాల్గొన్నారు.





వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 29 సెప్టెంబరు 2024



## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన కుడా చైర్మన్

### క్రీడాకారులకు ఎలాంటి సహాయం కావాలన్నా ముందుంటా: కుడా చైర్మన్ ఇనగాల

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ పురుషుల అండర్ 19 వన్ డే ఇంటర్ డిస్ట్రిక్ట్ లీగ్ కమ్ నాకౌట్ టోర్నమెంట్ ను శనివారం గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచర్ల గ్రౌండ్స్ లో వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ మాట్లాడుతూ గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా స్నేహ పూర్వకంగా పోటీల్లో పాల్గొనాలని క్రీడాకారులకు సూచిస్తూ ఎలాంటి సహాయం కావాలన్నా తాను ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ క్రికెట్ జిల్లా కార్యదర్శి చాగంటి శ్రీనివాస్, మాజీ కార్యదర్శి మారినేని ఉదయ్ భాను రావు, ఉపాధ్యక్షులు ఖాజా జమీర్ , సహాయ కార్యదర్శి బస్వరాజ్ ఉపేందర్, మాజీ సహాయ కార్యదర్శి బండారి ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు మట్టెడ కుమార్, తోట రాము, సభ్యులు రామకృష్ణ, ప్రణయ్, కోచ్ గోవింద్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంఈఓకు ఘనంగా సన్మానం

వాయిస్ టుడే ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 28: ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారి గా గాలిపెల్లి కృష్ణ హరి నియమితులై బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య ల ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయంలో శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, నాయకులు బండారి బాల్ రెడ్డి,అన్వేషి రవి, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, బిపేట రాజు కుమార్, మహాజన్ సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ పాల్గొన్నారు.



## కృష్ణవేణి టెక్నో స్కూల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

వాయిస్ టుడే ప్రతినిధి వేములవాడ సెప్టెంబర్ 28: వేములవాడ పట్టణంలోని సాయి నగర్ లో కృష్ణవేణి టెక్నో స్కూల్ ఆవరణలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మహేష్, ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రకృతి సిద్ధంగా వచ్చే పూలను అత్యంత భక్తితో పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ బతుకమ్మ వేడుకల్లో ఉందని అన్నారు. అందరికీ బతుకునిచ్చే అమ్మవారిని గౌరీ మాతగా కొలుస్తూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకునే సందర్భం అన్నారు. మరి ఎక్కడ లేని విధంగా ప్రకృతిని ఆరాధించే గొప్ప బతుకమ్మ పండుగకు తెలంగాణ పండుగగా పేరు ఉందన్నారు. బతుకమ్మ దసరా పండుగ లపై విద్యార్థులు చేసిన ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. అలాగే దసరా దుర్గాదేవి పై విద్యార్థులు ఆలపించిన శ్లోకాలు అత్యంత అలరించాయి. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు బతుకమ్మ ఆటలాడుతూ చివరన బతుకమ్మ నిమజ్జనాన్ని చేశారు.



## గంభీరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన ముకాస జిల్లా అధ్యక్షులు

వాయిస్ టుడే ప్రతినిధి గంభీరావుపేట సెప్టెంబర్ 28: గంభీరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి లను రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య శనివారం మిత్ర బృందం తో కలిసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటీ నర్సయ్య, బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి, జిల్లా కమిటీ ప్రచార కార్యదర్శి బండారి బాల్ రెడ్డి మిత్ర బృందం బొప్ప నర్సయ్య పటేల్, రాపెల్లి నరేందర్, పంబాల దేవరాజు ముదిరాజ్, గాజుల మల్లేశం, కే.దేవేందర్ పటేల్, తోట శంకర్ పటేల్, భత్తుల భూమేష్ పటేల్, తదితరులు పాల్గొని వారికి అభినందనలు తెలిపారు.

# పచ్చి అబద్ధాల పుట్ట కేసీఆర్ కేటీఆర్

### ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనన్నను విమర్శించే స్థాయి ఆగయ్యకు లేదు



వాయిస్ టుడే ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 28: వచ్చిఅబద్దాల పుట్ట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, సిరిసిల్ల శాసన సభ్యులు కేటీఆర్ లని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనన్నను విమర్శించే స్థాయి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్యకు లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి లు అన్నారు.

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శీనన్న సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ పై మాట్లాడిండు కదా నేను కూడా ఆది శీనన్న పై ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతా అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగన్న ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని ఆ పద్ధతిని మానుకోవాలని ఆయన హెచ్చరించారు. కెసిఆర్ కేటీఆర్ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి ఏటా వందకోట్ల రూపాయలు ఇస్తానని ఎగబెట్టిన ఘనత కేసిఆర్ కేటీఆర్ కే దక్కిందన్నారు.

బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాట్లాడిన విధానం చూస్తుంటే దొంగలకు స్వాగతం పలికినట్లు ఉందని ఏనుగుల గుంపు పై కుక్కలు మొరిగినట్లు ఉందన్నారు. వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్పే కాదు రాష్ట్రంలోనే కీలకమైన వ్యక్తి అని అలాంటి వ్యక్తి పై ఆగయ్య మాట్లాడిన మాటలు దిగజారుడుతనానికి నిదర్శనంగా కనబడుతున్నాయన్నారు. ఆగయ్యతో పాటు బిఆర్ఎస్ పార్టీ కి చెందిన మరికొందరి నాయకుల అహంకారం ఇంకా తగ్గడం లేదన్నారు. ఆది శ్రీనన్న ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో గ్రామ గ్రామాన తిరిగినట్లు ఇప్పుడు కూడా ప్రభుత్వ విప్పుగా గ్రామ గ్రామాన ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడానికి తిరుగుతూనే ఉన్నాడని అయినా ఆయనను తిరుగుమని చెప్పడానికి ఆగయ్య కు ఎవరిని ఆ అర్హత ఆయనకు లేదన్నారు.

ఆగయ్య తో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏ బీఆర్ఎస్ పార్టీ నాయకునికి ఆ అర్హత లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ భాయ్ మాట్లాడుతూ ఆది శీనన్న ను విమర్శించే స్థాయి ఆగయ్యకు లేదని ఎన్నో ప్రెస్ మీట్ లు పెట్టి చెప్పిన ఇంకా బిఆర్ఎస్ పార్టీ నాయకులకు బుద్ధి రావడం లేదని ఇప్పటికైనా బిఅర్ఎస్ పార్టీ నాయకులు బుద్ధి తెచ్చుకొని మాట్లాడడం నేర్చుకోవాలని ఆయన హితువు పలికారు. ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను మెచ్చుకోవాల్సింది పోయి విమర్శిస్తున్నారని దీనిని ప్రజలు గ్రహిస్తున్నారని ఆయన అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు నాయకులు బండారి బాల్ రెడ్డి, ఎ.రవి, పందిర్ల శ్రీ నివాస్ గౌడ్, సోషల్ మీడియా ప్రతినిధి బిపేట రాజకుమార్ తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛతతో ఆరోగ్యం.. ఆహ్లాదం

### "స్వచ్ఛత హీ సేవా" లో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్



వాయిస్ టుడే ప్రతినిధి రుద్రంగి, సెప్టెంబర్ 28: స్వచ్ఛత పనులతో అందరికీ ఆరోగ్యం ఆనందం సిద్ధిస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్, ఆగా ఖాన్ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అగాఖాన్ ఫౌండేషన్‌తో కలిసి రుద్రంగి మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన "స్వచ్ఛత హీ సేవా" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ తీసి, స్వచ్ఛత హీ సేవపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఏక్ పేడ్ మాకీ నామ్ నాటడం కార్యక్రమంలో భాగంగా ఆ స్కూల్ ఆవరణలో ప్రభుత్వ విప్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.

విద్యార్థులకు స్వచ్ఛత ఈ సేవకు సంబంధించిన పెయింటింగ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సఫాయిమిత్ర సురక్ష క్యాంపు నిర్వహించారు. సఫాయి కార్మికులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పలువురు పారిశుధ్య కార్మికులను సన్మానించి, ప్రభుత్వ విప్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటిస్తే సీజనల్గా వచ్చే రోగాలు దూరం అవుతాయని వివరించారు. మొక్కలు నాటి సంరక్షిస్తే ఆరోగ్యం.. పచ్చని చెట్లు ఆహ్లాదాన్ని పంచుతాయని పేర్కొన్నారు. ఇక్కడ ఎంపీడీవో నటరాజ్, ఫౌండేషన్ ప్రతినిధులు సెల్వరాజ్, రమణి, ఎస్ బీ ఎం ఐఈసీ కన్సల్టెంట్ సురేష్, ఎంఐఎస్ కన్సల్టెంట్ బి ప్రేమ్ కుమార్, డీవై ఈఈ ప్రేమ్, వైద్య, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పరిషత్‌లోని కారుణ్య నియామకాలను వెంటనే భర్తీ చేయండి

### రాష్ట్రంలోని 743 కారుణ్య ఖాళీలు ముఖ్యమంత్రికి కనపడకపోవడం బాధాకరం

### కారుణ్య ఖాళీలను భర్తీకి ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డికు బాధితుల వినతి

### బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి వెల్లడి

కరీంనగర్ సెప్టెంబర్ 28(వాయిస్ టుడే)తెలంగాణ రాష్ట్రం వస్తే కొత్తగా నియామకాలు చేపట్టి నిరుద్యోగ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఎన్నో ఆశలతో ప్రత్యేక రాష్ట్రం కోసం కొట్లాడి తెచ్చుకుంటే తెలంగాణలో కొత్త నియామకాలు చేపట్టకపోగా న్యాయ బద్దంగా రావాల్సిన కారుణ్య నియామకాలను కూడా గత టి.ఆర్.ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేయకపోవడం బాధాకరమని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి అన్నారు. వివిధ కారణాలతో మృతి చెందిన జిల్లా పరిషత్ లోని ఉద్యోగుల కుటుంబాలలో ఒకరికి రావాల్సిన ఉద్యోగాలు 2014 సంవత్సరం నుండి 743 మంది కారుణ్య నియామకాలను భర్తీ చేయకుండా గత టి.ఆర్.ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేసారని ఈ ప్రధాన సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కారుణ్య నియామకాలను వెంటనే భర్తీ చేసేలా ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని కారుణ్య నియామకాల కోసం ఎదురు చూస్తున్న బాధితుల పక్షాన బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి కామారెడ్డి కి వెళ్లి బీజేపీ ఎమ్మెల్యే కాటిపెల్లి వెంకటరమణ రెడ్డిని కామారెడ్డి లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో కలిసి వినతి పత్రం ఇచ్చి తమ గోడును వెలిబుచ్చారు. బాధితుల ముందే ఎమ్మెల్యే కాటిపెల్లి వెంకటరమణ రెడ్డి వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి సమస్యను వివరించడంతో ముఖ్యమంత్రి వారం రోజుల్లోపు జిల్లా పరిషత్ లోని కారుణ్య నియామకాలను భర్తీ చేస్తానని ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డికి హామీ ఇవ్వడంతో సమస్య పరిష్కారం అవుతుందనే ఆశతో బాధితులు ఎదురుచూస్తున్నారని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. ఒకవేళ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కారుణ్య నియామకాలను భర్తీ చేయకపోతే ప్రభుత్వం పై నియామకాలు చేపట్టేదాకా తనే పోరాడుతానని బాధితులకు ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి భరోసా ఇచ్చారని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు.

# రెవెన్యూ ఆదాయం పెంపుపై ప్రత్యేక శ్రద్ధ వహించండి

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

### భువన్ ఆప్‌లో సర్వే డేటా నమోదు పురోగతిపై సమావేశం



వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 28: రెవెన్యూ అధికారులు ఆదాయ పెంపు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో భువన్ ఆప్ లో సర్వే డేటా నమోదు పురోగతి పై ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్ ఐ ల వారిగా కేటాయించిన డివిజన్ ల ప్రాతిపదికన భువన్ యాప్ లో నమోదు చేసిన అసెస్మెంట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సి జి జి) లో బల్దియా పరిధిలో ఉన్న 66 డివిజన్ల అసెస్మెంట్ ల సమాచారం నమోదు చేయడం జరిగిందని అట్టి సమాచారానికి భువన్ అప్ లో నమోదు చేసిన సమాచారం తో సరి పోల్చుకొని చూడాలని ఈ సందర్భంగా ఆర్ ఐ లకు ఆమె సూచించారు. భువన్ ఆప్ లో గల సమాచారం ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అప్డేట్ (నవీకరణ) చెందుతుందని ఇట్టి విషయంపై ఆర్ ఐ లకు అవగాహన అవసరం అని ఏదైనా సమాచారాన్ని నవీకరించే క్రమంలో అందులో పేర్కొన్న విధంగా కాలమ్స్ లో సమగ్ర సమాచారాన్ని పూరించాలని (అందించాలని)ప్రభుత్వం 2007 లో అందజేసిన గెజిట్ ఉత్తర్వుల ప్రకారం నిబద్ధతత తో అసెస్మెంట్ ల సమాచార నమోదు చేపట్టి రెవెన్యూ ఆదాయం పెంపు పై ఆర్ ఐ లు దృష్టి సారించాలని నమోదిత అసెస్మెంట్ ల సమాచారాన్ని ఆర్ ఐ లు ర్యాండం గా క్షేత్ర స్థాయి లో పర్యటించి (తనిఖీ చేసి) సి జీ జీ తో పాటు భువన్ ఆప్ లో ఖచ్చితం గా నమోదు జరిగిందో లేదో పరిశీలించాలని బల్దియా వ్యాప్తం గా 2979 అసెస్మెంట్ ల దరఖాస్తు ల అసెస్మెంట్ ల సమాచారం భువన్ సి జీ జీ కి సరిపోలడం (మ్యాచ్) లేదని సంబంధిత ఆర్ ఐ లు క్షేత్ర స్థాయి లో పరిశీలించి పి టి ఎం నంబర్ ద్వారా ధృవీకరణ జరిపి సంబంధిత ప్రాంత డిప్యూటీ కమిషనర్లచే ఎడిట్ జరిగేలా చూడాలని కమీషనర్ అన్నారు.

అనంతరం అప్డేట్డ్ (నవీకరణ) ఫ్రోఫార్మా లో అసెస్మెంట్ సమాచార నమోదు తీరును అధికారులు ఆర్ ఐ లకు దృశ్య మాధ్యమం ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సిహెచ్ రాజేందర్ రెడ్డి డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి రవీందర్ పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్ ఆర్ వో లు యూసిఫోద్దీన్ శ్రీనివాస్ షహజాదీ బేగం ఐటి మేనేజర్ రమేష్ ఆర్ ఐ లు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి





## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

## రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆద్వర్యంలో రుద్రంగిలో జాబ్ మేళా

## హాజరైన 12 కంపెనీలు

వాయిస్ టుడే ప్రతినిధి రుద్రంగి, సెప్టెంబర్ 28: యువత వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆద్వర్యంలో రుద్రంగి మండల కేంద్రంలో రెడ్డీస్ ఫంక్షన్ హాల్ మెగా జాబ్ మేళా శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాబ్ మేళాకు జిల్లాతో పాటు హైదరాబాద్ వివిధ జిల్లాలకు చెందిన 12 ప్రైవేటు కంపెనీలు రాగా, 375 మంది యువత వచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఏర్పాటు చేసిన ఆయా సంస్థల స్టాల్స్ ను సందర్శించారు. ఆయా సంస్థల్లో ఎందరికి ఉపాధి అవకాశాలు కల్పిస్తారు? ఉద్యోగం చేసేది ఎక్కడ? చేసే పని ఏమిటి? వేతనాలు ఎంత ఇస్తారు? వసతి సౌకర్యం కల్పిస్తారా తదితర అంశాలపై ఆరా తీశారు.

అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడాతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే దాదాపు ఈ తొమ్మిది నెలల్లో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని వెల్లడించారు. ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఇప్పటికే జాబ్ క్యాలెండర్ విడుదల చేసిందని గుర్తు చేశారు. గతంలో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో మెగా జాబ్ మేళా నిర్వహించామని గుర్తు చేశారు. పట్టణ కేంద్రాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా యువత యువకులకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

యువతకు ఉద్యోగావ కాశాలు కల్పించే అంశంపై పక్కా ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. హైదరాబాద్లో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నదని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగాలతోపాటుగా ప్రైవేటు కంపెనీల్లో యువతకు కొలువులు ఇప్పించేందుకు జాబ్ మేళాలు చేపడుతున్నదని పేర్కొన్నారు. యువత వివిధ అంశాల్లో ప్రత్యేక నైపుణ్యాలు పెంపొందించుకోవాలని పిలుపు నిచ్చారు. యువత ఉద్యోగాలు ఎక్కడ వచ్చినా వెళ్లాలని సూచించారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలో ప్రతినెల ఆఖరి శనివారం జాబ్ మేళాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ ముందుకు పోతున్నామని రుద్రంగిలో పుట్టి పెరిగిన వాడిగా మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు. మొన్నటి రోజున రుద్రంగిలో స్మశాన వాటిక నిర్మాణ స్థలాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారని, అలాగే గ్రామంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో 50 మందికి నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఆయా కంపెనీలు 100 మందిని ఎంపిక చేశాయి. వారిలో తుది పరీక్షల అనంతరం ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేస్తారని జిల్లా ఉపాధి కల్పన అధికారి రాఘవేందర్ తెలిపారు. ఇక్కడ జిల్లా ఉపాధి కల్పన అధికారి రాఘవేందర్, ఆయా కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపినేత, న్యాయవాది ఏట్టపుకనకయ్య దాతృత్వం...

## సొంత నిధులతో రోడ్డు పనులు



కరీంనగర్ సెప్టెంబర్ 28(వాయిస్ టుడే)కరీంనగర్ జిల్లా గంగాధర మండలం చర్లపల్లి (ఆర్ )గ్రామ రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిని , అస్తవ్యస్తంగా మారి రాకపోకలకు ఇబ్బంది పరిస్థితులు ఏర్పడడంతో ఆ గ్రామానికి చెందిన బీజేపీజిల్లా నాయకుడు ,న్యాయవాది ఎట్టపు కనకయ్య తన సొంత ఖర్చులతో రహదారికి మరమ్మతులు చేపట్టి దాతృత్వాన్ని చాటుకున్నారు. గ్రామానికి వెళ్లే రహదారిలో ఉన్న గుంతలన్నింటినీ మట్టి పోసి మూసివేసి తాత్కాలిక మరమ్మత్తులను కనకయ్య చేపట్టి, గ్రామప్రజలకు అండగా నిలిచారు.. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ తమ అభివృద్ధిని ప్రభుత్వం విస్మరించిందని, ఎందరో ఎమ్మెల్యేలు మారిన , తమ ఊరి తలరాత , భవిష్యత్తు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా గ్రామానికి సరైన రవాణా సౌకర్యం లేక నేటికీ ఇబ్బంది పడే పరిస్థితులుఉన్నాయని,ముఖ్యంగా విద్యార్థులు చదువుకోడానికి ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్న పట్టించుకునే వారు లేకపోవడం బాధాకరమన్నారు. లోగడ ఎన్నికల ముందు కాంగ్రెస్కు చెందిన నాయకులు గ్రామానికి రోడ్డు వేయిస్తామని చెప్పి గెలిచాక ఊరు మొఖం కూడ చూడడంలేదని విమర్శించారు. అందుకే కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తో మాట్లాడి గ్రామానికి కేంద్ర ప్రభుత్వ నిధులు 15 లక్షలు తో కొంతమేర సీసీ రోడ్డు వేయించడం జరిగిందని తెలిపారు.. మిగతా రోడ్డు నిర్మాణానికి కోసం, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవ చూపాలని, రాకపోకలు సక్రమంగా చేపట్టడానికి రహదారి నిర్మాణం కోసం తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులందరూ ముక్తకంఠంతో కోరుతున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులుపుదరి గంగయ్య, ఎటేపు నర్సయ్య,అజయ్ రెడ్డి,తుది శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# అలరించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమం

## విద్యార్థులు వ్యసనాలకు, అసంఘటిత కార్యకలాపాలకు దూరంగా ఉండాలి: ఏ సి పి శ్రీనివాస్ జీ



హుజూరాబాద్ సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే): హుజురాబాద్ లోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేడు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, ప్రథమ సంవత్సరం విద్యార్థులకు వెల్కమ్ పార్టీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ వి అంజనేయరావు అధ్యక్షతన స్థానిక ఏసిపి శ్రీనివాస్ జీ, సిఐ తిరుమల్ గౌడ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ వేడుకనుద్దేశించి ఏసిపి శ్రీనివాస్ జీ, సిఐ తిరుమల్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు మీరు అసంఘటిత కార్యకలాపాలకు దూరంగా ఉంటూ, ఎలాంటి నేరాలకు పాల్పడకుండా, పోలీస్ కేసులు లేకుండా చదువుకొని ఉన్నత స్థానంలో స్థిరపడాలని చెప్పారు. ఇదే క్రమంలో ఆంటీ డ్రగ్స్, ఆంటీ రాగింగ్ పోస్టర్ ను విడుదల చేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయరావు మాట్లాడుతూ ఎంతో భవిష్యత్ ఉన్న మీరు మాదక ద్రవ్యాల బారిన పడకుండా, కళాశాలకు క్రమం తప్పకుండా వచ్చి మంచిగా చదువుకొని ఉన్నత స్థానంలో స్థిరపడాలని చెప్పారు. విద్యార్థుల మధ్య మంచి స్నేహాభావం ఏర్పడి, ఒకరికొకరు పరిచయం చేసుకుని, కలిసికట్టుగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు పాటలు, అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యముగా తెలంగాణ ఉద్యమంలో ఉద్రుతలు ఊగించిన చూడ చక్కని తల్లి .. పాటకు నృత్యం అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు శ్రేయస్సే సహకార సంఘాల ప్రధాన లక్ష్యం

## సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి

## దాదాపుగా 11కోట్ల 50లక్షల రూపాయల ఋణాలను రైతులకు అందించాం

## ఋణాలు సకాలంలో చెల్లించి సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలి




చిగురుమామిడి (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల సహకార సంఘం అర్ధ వార్షిక మహాసభను చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి అధ్యక్షతన శనివారం మండల కేంద్రంలో నిర్వహించారు. 2024-2025 అర్థ వార్షిక నివేదిక బడ్జెట్ ను ఖర్చులను సీఈఓ కాటం నర్సయ్య రైతులకు వివరించారు. ఈ సందర్భంగా పాక్స్ ఛైర్మన్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ సంఘం ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ, ఎరువులను విక్రయిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నట్లు తెలిపారు.

రైతులకు దాదాపుగా 11 కోట్ల 50 లక్షల రూపాయలను దీర్ఘ కాలిక, స్వల్ప కాలిక ఋణాల రూపంలో అందించామని పేర్కొన్నారు. గత యాసంగి సీజన్ లో ప్యాడి సెంటర్ల ద్వారా 1,40,528.40 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసామన్నారు. రైతులు పెట్టుబడి కోసం ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి మోసపోవద్దని, అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వం సన్న వడ్లకు ఇస్తున్న మద్దతు ధరను రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు. రైతులు కోళ్ల పరిశ్రమకు, పాడి పరిశ్రమకు, ఇతర వ్యాపారాలకు ఋణాలు తీసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. అలాగే రైతులు సంఘం ద్వారా అందించే ఎరువులు, విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సంస్థ ద్వారా గునుకులపల్లిలో నిర్మిస్తున్న పెట్రోల్ బంక్, మండల కేంద్రంలోని కార్యాలయంపైన నిర్మించిన మొదటి అంతస్థు నిర్మాణాలు దాదాపుగా పూర్తయ్యాయని, త్వరలోనే వాటిని ప్రారంభిస్తామని తెలిపారు. రైతులు తీసుకున్న ఋణాలను సకాలంలో చెల్లించి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని చైర్మన్ రమణారెడ్డి కోరారు. పంటలకు సోకుతున్న ఛీడ పీడల దృష్ట్యా రైతుల సౌకర్యార్థం పురుగు మందుల పిచికారీ కోసం మండలంలోని రైతుల వినియోగానికి వీలుగా సహకార సంఘం డ్రోన్ స్ప్రేయర్ కొనుగోలు చేస్తున్నట్లు తెలియజేశారు. సహకార సంఘం విడుదల చేసిన అర్ధ వార్షిక బడ్జెట్ నివేదిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో సహకార సంఘం ఉపాధ్యక్షులు కరివేద మహేందర్ రెడ్డి, నోడల్ ఆఫీసర్ వనజ, సంఘం డైరెక్టర్లు చాడ శ్రీధర్ రెడ్డి, అందే స్వామి, చిటుమల్ల శ్రీనివాస్, ముద్రకోల రాజయ్య, పోతరవేని శ్రీనివాస్ యాదవ్, పెరాల లక్ష్మి, మాచమల్ల లక్ష్మి, బండి లక్ష్మి, సంఘ సభ్యులు, రైతులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ శారద శరన్నవరాత్రి మహోత్సవాల ఆహ్వాన పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్ సెప్టెంబర్ 28(వాయిస్ టుడే)కరీంనగర్ పట్టణం కిసాన్ నగర్ లోని పరివార సమేత శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గా దేవి ఆలయంలో శ్రీ శారద శరన్నవరాత్రి ఉత్సవ ఆహ్వానం పేరిట రూపొందించిన పోస్టర్లను శనివారం రోజున వేద పండితులు పురాణం మహేశ్వర శర్మ , దేవాలయ కమిటీ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. అక్టోబర్ మూడు నుండి 12వ తేదీ వరకు దేవాలయంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరికి ఆహ్వానం పలుకుతున్నట్టు ఆలయ కమిటీ బాధ్యతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు రామ్ శంకర్, సుధాకర్, ఆకుల నరేష్, ఇసపల్లి మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తా

## కరీంనగర్‌లో వాకర్స్‌ను కలసి మద్దతు కోరిన పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి. నరేందర్ రెడ్డి

కరీంనగర్ సెప్టెంబర్ 28(వాయిస్ టుడే)రాష్ట్రంలో నిరుద్యోగులకు అండగా నిలువడానికి సేవకుడుగా పని చేసేందుకు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉంటున్నానని కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్ జ్యోతిబా పూలే ,ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల మైదానంలో వాకర్స్ తో సమావేశం నిర్వహించారు... రానున్న పట్ట భద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు.. . గత 34 సంవత్సరాలుగా విద్యారంగంలో సేవలు అందించానని. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేషన్ పూర్తయిన వారు తప్పకుండా ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. .ఇప్పటివరకు చాలా మంది నాయకులు రాజకీయ భవిష్యత్తు కోసం పనిచేశారని, కాని నేను మాత్రం ఒక సేవకుడుగా పనిచేస్తానని పట్ట భద్రులకు భరోసా ఇచ్చారు. నన్ను అందరించండి మీ అండగా నేనూంటని అని అన్నారు.



# కోరేంలో బతుకమ్మ పాట చిత్రీకరణ

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 28: బోయినపల్లి మండలం లోని కోరెం గ్రామంలో జీడియెల్ ఛానల్ మ్యూజిక్ వారి రాజ్ నరేంద్ర దర్శకత్వంలో బతుకమ్మ పాట చిత్రీకరణ జరిగింది.ఈ సందర్భంగా దర్శకుడు రాజ్ నరేంద్ర మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలను తెలిపే అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ ఇట్టి పండుగను ముందస్తుగానే ప్రేక్షకులకు అందించాలని ఉద్దేశంతో గాయకులు మధుప్రియ ,మాట్ల తిరుపతి ఆలపించిన మంచి పాటను చిత్రీకరించామని తెలిపారు .అందమైన లోకేషన్లలో ఈ పాటను చిత్రీకరించినట్లు తెలిపారు ఇందులో నాగదుర్గ కత్తెరపాక శ్రీనివాసులు నటీనటులుగా నటించగా కెమెరామెన్ జనతా బబ్లూ కొరియో గ్రఫీ చరణ్ వారియర్ లతో పాటు డ్యాన్సర్ లు గ్రామస్తులు జంపుక ఆనంద్,కొమ్ముల ఆనంద రెడ్డి ,గ్రామ మహిళలు అన్నారు.



# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 28: బోయినపల్లి మండల పవర్ లూమ్స్ కార్మిక సంక్షేమ సంఘం తరఫున బోయినపల్లి గ్రామానికి చెందిన దూస రాజేశం భార్య గౌరవ్వ అనారోగ్యం వలన ఈ నెల 25 న మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి కార్మిక సంఘం తరఫున 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు దూస జనార్ధన్, ప్రధాన కార్యదర్శి బిల్లా రమేష్, కోశాధికారి శ్రీపతి రవీందర్, ప్రచార కార్యదర్శి దేవసాని, శ్రీనివాస్, డైరెక్టర్ మ్యాన రమేష్, సభ్యులు, సత్తయ్య, మల్లేశం, శ్రీధర్,మరియు రామానుజం , రాజశేఖర్ వీరు పాల్గొన్నారు

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం, 29 సెప్టెంబరు 2024

## బీజేపీ కుట్రలో భాగంగానే పొంగులేటి పై ఈడీ దాడులు

### ముదిగొండ మండల కాంగ్రెస్ మైనారిటీ సెల్ నాయకులు సయ్యద్ రఫీ



ముదిగొండ మండలం సెప్టెంబర్ 28 వాయిస్ టుడే : బీజేపీ పార్టీ కుట్ర లో భాగంగానే నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగిన బడుగు బలహీన వర్గాల సంక్షేమ సారథి అయిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంటి పై ఈడీ, ఐటీ దాడులు చేయిస్తున్నారని ముదిగొండ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ నాయకులు, మాజీ వార్డు మెంబర్, పొంగులేటి ముఖ్య అనుచరుడు సయ్యద్ రఫీ అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంను అస్థిర పరిచేందుకు బీజేపీ కుట్ర పన్నిందని ఆయన ఆరోపించారు. కేంద్రం లో ఉన్న బీజేపీ ప్రభుత్వం పై ప్రజల్లో రోజు రోజుకీ వ్యతిరేకత వ్యక్తమవుతోంది దానిని దృష్టి మళ్ళించేందుకు కాంగ్రెస్ ముఖ్య నేత అయిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంటి పై దాడులు చేయిస్తున్నారని ఆయన వివరించారు. బీజేపీ పార్టీ నైరాశ్యం, అభద్రతా భావంతో చేస్తున్న ఈడీ, ఐటీ దాడులకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి భయపడరని ఈ సందర్భంగా సయ్యద్ రఫీ అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా లో తిరుగులేని నాయకుడిగా గుర్తింపు పొంది పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంటి పై ఓర్వలేకే బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ఈడీ, ఐటీ దాడులు చేయిస్తున్నారని ఆయన అన్నారు.



## సోమలింగమ్మను పరామర్శించిన బిఎల్ఆర్

మిర్యాలగూడ సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే) మిర్యాలగూడ పట్టణం ఉమ్మడి బాపూజీ నగర్ 7వ వార్డులో పండగ సోమలింగమ్మ విధి వశాత్తు మృతి చెందడంతో వారి కుటుంబాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు, పరామర్శించిన మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, 21వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పాతూరు ప్రసాద్, పాతూరి శరత్ , తమ్మడ బోయిన వినయ్ కుమార్ , గాడిపర్తి ఏడుకొండలు మరియు 7 వ వార్డ్ అధ్యక్షుడు పండగ శ్రీను, కొమ్మన సుబ్బారావు, పండగ సూరి, కొత్త శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు


### స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్,సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్



మిర్యాలగూడ సెప్టెంబర్ 28( వాయిస్ టుడే ): జాతిపిత, మహాత్మాగాంధీ జయంతి (అక్టోబర్ 2) సందర్భంగా వ్యాస రచన, చిత్ర లేఖనం పోటీలను నిర్వహించనున్నట్టు స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్, నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్ పేర్కొన్నారు. 3 నుంచి 5 తరగతులు చదువుతున్న చిన్నారులు చిత్రలేఖనం పోటీల్లో, 6 నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు వ్యాస రచన పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని ప్రకటించారు. 3 నుంచి 5 తరగతుల విద్యార్థులు ఏ-4 సైజ్ డ్రాయింగ్ పేపర్ పై మహాత్మా గాంధీ చిత్రపటాన్ని క్రేయాన్స్, కలర్ పెన్సిల్స్ లేదా స్కెచ్ పెన్స్ ద్వారా చిత్రీకరించి పేరు, తరగతి, తండ్రి పేరు, సెల్ నెంబర్, పాఠశాల పేరు, తదితర వివరాలను పొందుపరచాలి. "భారత దేశ స్వాతంత్ర్య సముపార్జనలో మహాత్మాగాంధీ పాత్ర ( ద రోల్ ఆఫ్ మహాత్మా గాంధీ అటెయినింగ్ ఫ్రీడమ్ ఫర్ ఇండియా) అంశంపై ఆరు ఏ-4 సైజ్ పేపర్ లకు మించకుండా ఇంటి వద్ద నుంచి లేదా ఉపాధ్యాయుల సమక్షంలో వ్యాసం రాసి తమకు పంపాలని కోరారు. ఉత్తమ డ్రాయింగ్స్, వ్యాసాలను ఎంపిక చేసి బహుమతులు అందజేయనున్నట్టు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని పాఠశాలల్లో చదువుతున్న తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియం విద్యార్థినీవిద్యార్థులు ఈ పోటీలో పాల్గొనాలని కోరారు. చిత్రలేఖనం ఎంట్రీలతో పాటు వ్యాసాలు రాసిన అనంతరం సంబంధిత పాఠశాల కరస్పాండెంట్/ ప్రిన్సిపాల్/ సంబంధిత తరగతి ఉపాధ్యాయుడి ద్వారా ధ్రువీకరణ చేయించుకున్న వ్యాసాలను న్యూ మున్సిపల్ కాంప్లెక్స్ లోని డైమండ్ బేకరీ పక్కన ఉన్న ఎంఎస్ మొబైల్స్ లో అక్టోబర్ 2వ తేదీన సాయంత్రం 7 గంటల లోపు అందజేయాలని కోరారు. వ్యాసం రాసిన పేపర్ పై భాగంపై పేరు, తండ్రి పేరు, తరగతి, ఫోన్ నెంబర్, స్కూల్ పేరు, పాఠశాల నెంబర్ కచ్చితంగా రాయాలని కోరారు. ఉత్తమ వ్యాసాలను, డ్రాయింగ్స్ ను ఎంపిక చేసి జ్ఞాపికలు, పతకాలను ప్రదానం చేయనున్నట్టు హమీద్ షేక్ పేర్కొన్నారు.

## అత్యాచారానికి గురైన బాలికను పరామర్శించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

అనంత పురం సెప్టెంబర్ 27 వాయిస్ టుడే : శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలం శనగల గూడూరు గ్రామంలో అత్యాచారయత్నానికి గురైన బాలికను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరామర్శించారు. నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు సఖి సెంటర్ లో ఉన్న బాలిక వారి కుటుంబాన్ని పరామర్శించారు.బాలిక కుటుంబానికి మనోధైర్యాన్ని నింపారు.బాలిక తో మాట్లాడి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వివరాలు తెలుసుకున్నారు. మైనర్ బాలిక పట్ల,మహిళల పట్ల అనుచితంగా,అసభ్యంగా ప్రవర్తించిన వారి పైకఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. అత్యాచార యత్నానికి పాల్పడిన వ్యక్తి మీద పోలీసులు ఫోక్స్ కేసు కూడా నమోదు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల పట్ల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



# జమ్మికుంటలో ఘనంగా జాతీయ హార్ట్ డే

### మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు



జమ్మికుంట సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే): పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఫర్హానుద్దీన్, డాక్టర్ చందన వారు ఆధ్వర్యంలో వరల్డ్ హార్ట్ డే ను పురస్కరించుకొని పారిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపుకి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్ మరియు హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ లు హాజరయ్యారు.ఈ హెల్త్ క్యాంప్ నుద్దేశించి, ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో వృద్ధులలో కాకుండా యువతలో కూడా గుండె జబ్బుల ప్రమాదం వేగంగా పెరుగుతుంది అన్నారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, ఒత్తిడి తో కూడిన జీవితం ఇందుకు ప్రధాన కారణాలు అన్నారు. గుండె జబ్బుల నుండి రక్షింపబడాలంటే రెగ్యులర్ వ్యాయామం, సమతుల్య ఆహారం,ఒత్తిడిని తగ్గించడం, జీవనశైలిని మెరుగుపర్చుకోవడం మరియు ఆరోగ్య తనిఖీలు చేసికోడం అని పారిశుధ్య కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ వైద్య ఆరోగ్య శిబిరంలో 72మంది పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు .ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి రక్త నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమములో భాగంగా పారిశుధ్య కార్మికులకు డాక్టర్ ఫర్హానుద్దీన్, డాక్టర్ చందన, హెల్త్ ఎద్యుకేటర్ మెహన్ రెడ్డి సీజనల్ వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలను, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించారు. పట్టణ మరియు గ్రామీణ ప్రజల ఆరోగ్య సంరక్షణ లో పారిశుధ్య కార్మికుల పాత్ర వెలకట్టలేనిది అన్నారు. కార్మికులు వ్యక్తి గత పరిశుభ్రత తప్పక పాటించాలన్నారు. విధి నిర్వహణలో గ్లౌజులు మరియు బూట్లు తప్పకున్నాడా వాడాలని సూచించారు. అంబర్, గుట్కా, చుట్ట, బీడీ, మత్తు పదార్తాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కార్మికులకు సూచించారు. వీటి వల్ల క్యాన్సర్, లివర్ జబ్బులు వస్తాయి అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉందన్నారు. చేతుల పరిశుభ్రత గురించి వివరించారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరూ బాధ్యతా యూతంగా పాటించాలన్నారు. హెచ్ఐవి & ఎయిడ్స్ గురించి ఐ సి టి సి %డ%ఐ ఆర్ డీ సి కౌన్సిలర్ బి బబిత పారిశుధ్య కార్మికులకు అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమములో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్ ఎం డి ఆయాజ్, కౌన్సిలర్ ఆర్ రాజకుమార్, మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎద్యుకేటర్ ప్రతాప్, హెల్త్ ఎద్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ అరుణ, రత్నకుమారి, మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ పి మహేష్, హెల్త్ అసిస్టెంట్ నరందర్, రామక్రిష్ణ ల్యాబ్ టెక్నీషియన్, సాయికుమార్ స్టాఫ్ నర్స్ మరియు ఏఎన్ఎం లు మంజుల, వనజ, రాధ, ఆశాకార్యకర్తలు మరియు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతాం

### శాసనసభ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

### ఉపాధ్యాయుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 28: నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం శాసనసభ సభ్యుడు పవార్ రామారావు పటేల్ అనసూయ పవర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అవార్డు పొందిన, పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సన్మానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యారంగాన్ని అభివృద్ధి పరచడమే తన ధ్యేయమని తెలిపారు శుక్రవారం రాత్రి పట్టణంలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో నియోజకవర్గంలో ఇటీవల ఉత్తమ అవార్డు పొందిన 45 మంది ఉపాధ్యాయులను, పదోన్నతి పొందిన 150 మంది ఉపాధ్యాయులను, కొత్తగా నియామకమైన ముగ్గురు మండల విద్యాధికారులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో విద్యను అభివృద్ధి పరచడమే తన ధ్యేయమని అందులో భాగంగానే గత ఎనిమిది సంవత్సరాలుగా అనసూయ పవర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్ ఎస్ స్టడీ సర్కిల్ ఏర్పాటుచేసి విద్యార్థులకు కోచింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. స్టడీ సర్కిల్ ద్వారా ఎందరో మంది ఉద్యోగాలు సాధించడం తనకు ఆనందంగా ఉందన్నారు. పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులు సహకరించాలనికోరారు ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ సతీష్ పవర్ మాట్లాడుతూ అనసూయ పవర్ ట్రస్ట్ ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. గురువులను గౌరవించడం మన సంస్కృతి అని అందులో భాగంగానే గతకొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సరస్వతీ క్షేత్రం మన ప్రాంతమైనందున విద్య పరంగా ముందుకెళ్లాలన్న లక్ష్యంతో అనసూయ పవార్ ట్రస్ట్ ద్వారా సేవాకార్యక్రమాలను కొనసాగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులతో పాటు, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

## మత రాజకీయాల నుండి కార్మిక వర్గం అప్రమత్తంగా ఉండాలి

### ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఇల్ల



జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో జరుగుతున్న మత రాజకీయాల నుండి కార్మిక వర్గం అప్రమత్తంగా ఉండాలనీ దేశంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలను ప్రోత్సహిస్తుందని కార్మిక వర్గం చైతన్యవంతంగా దానిని తిప్పి కొట్టాలని ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇల్ల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. జంగారెడ్డిగూడెం మానవతా కళ్యాణ మండపంలో జరిగిన సిఐటియు జిల్లా సదస్సును ప్రారంబించి ఆయన మాట్లాడారు. సీతారాం ఏచూరి తన జీవితాన్ని సమస్త శ్రామిక వర్గానికి సమాన అవకాశాలు పొందడం కోసం పోరాదరని వారి ఆశయాలను కొనసాగాలించాలని విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగంలో పొందుపరిచిన లౌకిక, సామ్యవాద, ప్రజాతంత్ర పరిపాలన కోసం కార్మిక వర్గ విముక్తి కోసం చట్టసభలలో సైతం పోరాడారని కొనియాడారు. ఒకపక్క మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ, మరోపక్క ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు దోచిపెడుతున్న ఎన్డీఏ ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాట్లాడిన చంద్రబాబు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, మత రాజకీయాలతో ప్రజలను విడదీసేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. దేశంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి కార్మిక వ్యతిరేక విధానాలను వేగవంతం చేస్తోందని విమర్శించారు. నేటికి రాష్ట్రంలో కనీస వేతనాల చట్ట సవరణ జరగలేదని, ఢిల్లీ తరహాలో కనీస వేతనాల చట్టాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ అమలు చేసేందుకు ఎన్డీఏ కూటమి ప్రయత్నిస్తుందని, పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రక్షించుకోవాల్సిన బాధ్యత కూడా కార్మిక వర్గానిదేనని ఆయన గుర్తు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మికులపై రాజకీయ వేధింపులకు పాల్పడుతోందని దానిని కార్మిక వర్గం ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. సదస్సు ప్రారంభానికి ముందు సిఐటియు పతాకాన్ని జిల్లా అధ్యక్షులు ఆర్ లింగరాజు ఆవిష్కరించగా, ప్రధాన కార్యదర్శి డిఎన్ఏడి ప్రసాద్ ప్రారంభోపన్యాసం చేశారు సదస్సుకు సిఐటియు జిల్లా కమిటీ ఆఫీసు బ్యారర్స్ ఎస్ కె సుభాషిని, కే విజయలక్ష్మి, ఎం నాగమణి, ఎం రమణారావు, ఎం దుర్గారావు, భారతి బి సౌమ్య పి సూర్యరావు తదితరులు పాల్గొన్నారు. సదస్సుకు జిల్లా వ్యాప్తంగా 27 మండలాల నుండి దాదాపు 300 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

# గుప్పెడు గుండెను కాపాడుకుందాం

### సెప్టెంబర్ 29న అంతర్జాతీయ హృదయ దినోత్సవం



అనంత పురం సెప్టెంబర్ 28 వాయిస్ టుడే : గుండె వ్యాధులపట్ల అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు కిమ్స్ సవీర హాస్పిటల్ సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా. మూడే సందీప్. ఈ సంవత్సరం థీమ్ – "యూజ్ హార్ట్ ఫర్ యాక్షన్" అని పేర్కొన్నారు. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి చొరవ చూపించడానికి ప్రోత్సహిస్తుంది.

**నివారణ:** గుండె వ్యాధులు రాకుండా నిరోధించడం అత్యంత ముఖ్యమైనది. ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ గుండె ఆరోగ్యానికి అనుగుణమైన నిర్ణయాలు తీసుకోవాలని, ఇతరులను కూడా ప్రేరేపించాలనని పిలుపునిస్తున్నారు.

**సమతుల ఆహారం:** పండ్లు, కూరగాయలు, పూర్తి ధాన్యాలు, మరియు లీన్ ప్రోటీన్లతో కూడిన ఆహారం గుండె సంబంధిత వ్యాధులను తగ్గిస్తుంది. ప్రాసెస్డ్ ఫుడ్స్, చక్కెర పానీయాలు, మరియు అధిక కొవ్వు పదార్థాలను తగ్గించుకోవడం అవసరం.

**శారీరక వ్యాయామం:** నిత్య వ్యాయామం గుండెను దృఢంగా ఉంచి, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, రక్తపోటును నియంత్రిస్తుంది. WHO సిఫారసు ప్రకారం, వారానికి కనీసం 150 నిమిషాల మోతాదైన వ్యాయామం చేయడం అవసరం.

**పొగ తాగడం మానుకోవడం:** పొగ తాగే అలవాటు గుండె సంబంధిత వ్యాధులకు ప్రధాన కారణం. పొగ తాగడం మానుకోవడం ద్వారా గుండెపోటు మరియు స్ట్రోక్ ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది.

**మద్యం పరిమితంగా తీసుకోవడం:** అధిక మద్యం సేవనంతో రక్తపోటు పెరగడం, గుండె వ్యాధులకు కారణం అవుతుంది. మితంగా మద్యం సేవించడం గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

### తరచూ గుండె పరీక్షలు చేయించుకోవడం అవసరం

చాలామంది గుండె వ్యాధి రిస్క్‌లో ఉన్నప్పటికీ వారికి తెలియదు. హై బ్లడ్ ప్రెషర్, హై కొలెస్ట్రాల్ మరియు డయాబెటిస్ వంటి సమస్యలు అతి పెద్ద ప్రమాద సూచికలు. ఇవి సాధారణంగా ఆరోగ్య పరీక్షల ద్వారా తక్కువ స్థాయిలో కనుగొనబడతాయి.

**రక్తపోటు పర్యవేక్షణ:** గుండె సంబంధిత వ్యాధులకు రక్తపోటు ప్రధాన కారణం. నిరంతరం రక్తపోటు పర్యవేక్షించి, నియంత్రించడం గుండెపోటు మరియు స్ట్రోక్ రిస్క్‌ను తగ్గిస్తుంది.

**కొలెస్ట్రాల్ స్థాయిలు:** హై కొలెస్ట్రాల్ (LDL) అధిక స్థాయిలు రక్త నాళాల్లో ఫ్లాక్ పెరుగుదలకు దారితీస్తాయి. సాధారణ రక్త పరీక్షల ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలను పర్యవేక్షించవచ్చు.

**బ్లడ్ షుగర్ స్థాయిలు:** డయాబెటిస్ గుండె వ్యాధులతో ముడిపడి ఉంది. డయాబెటిక్ వ్యక్తులు గుండె సమస్యలకు ఎక్కువగా గురవుతారు. కాబట్టి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం గుండె ఆరోగ్యానికి కీలకం.

### మానసిక ఆరోగ్యాన్ని కూడా జాగ్రత్తగా పరిగణించాలి

తాజాగా, మానసిక ఆరోగ్యం మరియు గుండె ఆరోగ్య మధ్య సంబంధం పై మరింత అవగాహన పెరుగుతోంది. దీర్ఘకాలిక ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. కాబట్టి స్ట్రెస్ తగ్గించుకునేందుకు యోగా, ధ్యానం మరియు ఇతర మార్గాలను ఉపయోగించడం అవసరం.ప్రపంచ గుండె దినోత్సవం యొక్క ప్రాముఖ్యత ప్రపంచ గుండె దినోత్సవం కారణాల, లక్షణాల, మరియు గుండె వ్యాధుల నివారణ మార్గాలపై అవగాహన పెంచుతుంది. ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతను తెలియజేస్తుంది.

# ధాన్యం సేకరణకు ఎటువంటి ఆటంకం కలకూడదు: జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

**మండల స్థాయి కమిటీ సమావేశాల ద మీటింగ్ నోట్స్ అందజేయాలి..**

**అవసరమైన మేరకు "ఆర్ ఏస్ కే"లలో మౌలిక వసతులు నిర్వహణ పరికరాలు సిద్ధం చేసుకోవాలి..**

**కొనుగోలు కేంద్రాలలో పరికరాల స్థితిగతులు ప్రత్యక్షంగా తనిఖీలు..**

**మండల ప్రత్యేక అధికారులు అన్ని మిల్లుల సామర్థ్యం తనిఖీ చెయ్యాలి..**

**మిల్లులకు కేటాయించిన లక్ష్యాలు సాధించాలి..**

**రైతులకు సమీపంలో ఉన్న మిల్లును ట్యాగ్..**



రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణ ప్రక్రియ ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణ సమన్వయ శాఖల, మిల్లర్లు ప్రతినిధులతో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ ప్రస్తుత 2024-25 ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణ అక్టోబరు నెలలో ప్రారంభించనున్న దృష్ట్యా, క్షేత్ర స్థాయిలో చేపట్టవలసిన కార్యక్రమాలు అక్టోబర్ 2 వ తేదీ నాటికి పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రారంభం అయిన తదుపరి ఎటువంటి సందేహాలు సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్, ఈ కె వై సీ ల ప్రక్రియ నూరుశాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు అనుగుణంగా ఏ ఏ రకాలు సాగు విస్తీర్ణం పంట ఎంత ఉందో తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు.

మండల స్థాయి అధికారులు ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణ పై సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, మినిట్స్ అందచేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. మిల్లుల తనిఖీ సమయంలో సామర్థ్యం తో పాటుగా గత సీజన్లలో పెండింగ్ బకాయిల, సి ఎస్ ఆర్ మిల్లర్ల లక్ష్యాలను సాధించడంలో, ఇతరత్రా ఎదుర్కొన్న సమస్యలను పొందు పరుస్తూ తనిఖీ నివేదిక అందచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆర్డీవో ల ఆధర్వ్యంలో సూపర్ చెక్ పై దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన ఆదేశాల మేరకు కొనుగోళ్లు చేపట్టడం జరుగుతుందని, రైతులకి సమీపంలో ఉన్న మిల్లును ట్యాగ్ చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే డివిజనల్ స్థాయిలో మండల , కొనుగోలు కేంద్రాల అధికారులకు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించామన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాయుడు మాట్లాడుతూ వి ఏ ఏ లు, సాంకేతిక సిబ్బందికి స్పష్టమైన అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మండలస్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో మిల్లుల సామర్థ్యం తనిఖీలు నిర్వహించి, సోమవారం నాటికి నివేదిక అందచేయాలని పేర్కొన్నారు. రైతులకి ఎటువంటి ఇబ్బందులూ లేకుండా సమీపంలోని మిల్లును ట్యాగ్ చెయ్యాలి అని పేర్కొన్నారు. మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు కర్రీ వెంకట రెడ్డి, మద్దూరి రామయ్య, గారా బాబురావు, ఎస్. జనార్ధన రావు, యు పి ఎస్ ఎన్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఆర్డీవో లు కే ఎస్ శివ జ్యోతి, ఆర్..కృష్ణ నాయక్, జిల్లా సహకార అధికారి ఆర్ శ్రీరాములు నాయుడు, డి ఎమ్ (సి ఎస్) టి. రాధిక, ఇంచార్జ్ డి ఎస్ వో ఎమ్. నాగంజనేయులు, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## ముదిగొండ రెవిన్యూ కార్యాలయంలో భగత్ సింగ్, గుర్రం జాషువా జయంతి వేడుకలు

ముదిగొండ మండలం సెప్టెంబర్ 28 వాయిస్ టుడే : ముదిగొండ మండల కేంద్రంలోని రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సునిత ఎలిజిబెత్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ మరియు గుర్రం జాషువా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో భాగంగా ఇరువురి చిత్ర పటాలకు పూల మాలలు వేసి రెవిన్యూ సిబ్బందితో కలిసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం తహసీల్దార్ సునిత మాట్లాడుతూ భగత్‌సింగ్ చదువుతున్న రోజుల్లోనే జులియన్‌వాలాబాగ్ దుర్ఘటనతో చలించిపోయారని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం 23 సంవత్సరాలకే ప్రాణత్యాగం చేసి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని ఈ ప్రపంచానికి పరిచయం చేశారని అన్నారు..అలాగే సమాజ సంస్కరణకు సాహిత్యాన్ని ఆయుధంగా ఎంచుకుని అసమానతలపై గళమెత్తిన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది యూ.డి.సీ నాగలక్ష్మి,జూనియర్ అసిస్టెంట్లు జాన్ పాషా, రమా దేవి,అబ్బాస్, ఆర్ఏ కర్ణ,సత్యానందం,ధరణి ఆపరేటర్ ప్రవీణ్,రఫీ అటెండర్లు జానిమియా,హరిక తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేసిన గొప్ప కవి గుఱ్ఱం జాషువా..

**రాష్ట్ర పర్యటక మంత్రి కందుల దుర్గేష్..**

**పద్మభూషణ్ గుఱ్ఱం జాషువా 129వ జయంతి వేడుకలు**

**నలుగురికి గుర్రం జాషువా కవి కోకిల పురస్కారం**



విజయవాడ, సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి) : ఆధునిక తెలుగు కవుల్లో ప్రముఖ స్థానం పొందిన కవి గుర్రం జాషువా అని, సామాజిక ప్రయోజనం ఆశించి ఆయన రచనలు చేశారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. కవి కోకిల, కవి విశారద, కళాప్రపూర్ణ గుర్రం జాషువా 129 వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ శనివారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని కలెక్టరేట్లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. జాషువా చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాషా సాంస్కృతిక శాఖ ఎంపిక చేసిన కర్రి సంజీవరావు(శిఖామణి), దుగ్గినపల్లి ఎజ్రా శాస్త్రి, టి. వరప్రసాద్, పి. రమణయ్యలకు గుర్రం జాషువా కవి కోకిల పురస్కారం -2024 ప్రధానం చేసిన మంత్రి దుర్గేష్ వారిని ఘనంగా సత్కరించారు.ఒక్కో పురస్కార గ్రహీతకు జ్ఞాపికతో పాటు 50 వేల రూపాయల విలువైన చెక్కును ప్రభుత్వం తరఫున మంత్రి అందజేశారు. కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన పెయింటింగును మంత్రి ఆసక్తిగా తిలకించారు. కవులు కళాకారులను భుజంతటి ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎప్పుడు వెన్నంటే ఉంటుందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తన కవితాప్రతిభతో తెలుగు సాహితీ లోకంలో ప్రజ్వరిల్లిన తేజోమూర్తి, విశ్వమానవుడు గుర్రం జాషువా అని కీర్తించారు.నిరంతరం రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలతో సతమతమయ్యే తమకు ఆహ్లాదకరమైన జాషువా కవిత సౌరభాన్ని విని తరించే భాగ్యం కలగడం అదృష్టమని మంత్రి అన్నారు. పద్మభూషణ్ గుర్రం జాషువా అద్భుతమైన సామాజిక కవి అన్నారు. నేడు ఆయన జయంతి సందర్భంగా ఆయన చూపించిన మార్గాన్ని అనుసరించాలని,ఆయన అందించిన స్ఫూర్తికి పునర్ అంకితం కావాలని మంత్రి సూచించారు.నాటి సామాజిక పరిస్థితులకు వ్యతిరేకంగా కొందరు ఉద్యమకారులు ఉద్యమాల ద్వారా ఎలుగెత్తిచాటితే, గుర్రం జాషువా తనదైన రీతిలో సాహితీ సౌరభంతో సామాజిక రుగ్మతలను ఎదిరించారని మంత్రి వివరించారు.. సామాజిక చైతన్యానికి పెద్దపీట వేసి సాహిత్య ప్రక్రియను సుసంపన్నం చేసిన మహానుభావులు గుర్రం జాషువా అని పేర్కొన్నారు.గుర్రం జాషువా జీవించిన కాలాన్ని పరిశీలిస్తే సామాజిక వ్యవస్థను బాగు చేయడానికి తపించారని, తప్పును నిర్భయంగా చెప్పారన్నారు.సాంఘీక దురాచారాలను అరికట్టాలన్న పరంపరను కొనసాగిస్తూనే, తన వారిలో ఉన్న ఇబ్బందులను సరిదిద్దాలని ముందుకు వెళ్లిన నిజమైన కవి గుర్రం జాషువా అన్నారు. నాడు ఆలయాల్లోకి దళితులకు ప్రవేశం లేదని గుర్తించి వారణాసి విశ్వనాథుడికి 'గబ్బిలం' ద్వారా తన ఆవేదనను సందేశం రూపంలో నివేదించిన కవి గుర్రం జాషువా అని మంత్రి తెలిపారు. సమకాలీన సమాజం పోకడలకు అద్దం పట్టిన కావ్యం గుర్రం జాషువా రచించిన గబ్బిలం అన్నారు.కాటికి వెళ్లాక పెద్ద చిన్న అనే కులాల తేడా లేదని, పేద ధనిక అనే తారతమ్యం లేదని అందరూ సమానం అనే భావనను కలిగించిన వ్యక్తి జాషువా అన్నారు. గుర్రం జాషువా కవితలు మన జీవితాలను స్పృశిస్తాయి అని, మనిషి జీవితంలోని ఎత్తుపల్లాలను అంటరానితనమనే మనో వైఖల్యాలను వివరిస్తుంది అన్నారు. తన ఆత్మ సంతృప్తి కోసమో, రచనలపై మక్కువతోనో జాషువా కావ్యాలు రాయలేదని, సమాజ శ్రేయస్సు, సమాజ హితాన్ని కోరి రచనలు చేసారని వివరించారు. 1964లో శాసన మండలి సభ్యుడిగా ఎన్నికైన జాషువా తన లాంటి ఎందరికో మార్గదర్శకులన్నారు. తన రాజకీయ జీవితం లో తొలి పదవి శాసనమండలి సభ్యుడుగానే ప్రారంభమైందని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ కళలు సాంస్కృతిక వైభవం పునర్జీవింప చేయడానికి తాము పునర్ అంకితం అవుతామన్నారు. సాంస్కృతిక సాహిత్య వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని,ఆంధ్రప్రదేశ్ ను సాహితీ పరంగా, కళాపరంగా సుసంపన్నం చేయాలని భావిస్తున్నామన్నారు.రాబోయే రోజుల్లో సాంస్కృతిక వారసత్వాన్ని సుసంపన్నం చేసే స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. కళల పట్ల అభిరుచి ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో సాంస్కృతిక కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్తామన్నారు.. మన వారిని మనం గౌరవించుకోవడం ద్వారా మన గొప్పదనాన్ని ప్రపంచానికి తెలుపుతున్నామన్నారు.. ప్రతిభ ఎక్కడున్నా వెలికితీయడానికి ఏ రకమైన అడ్డంకులు ఉండవు అన్నారు. సామాజిక చైతన్యానికి అందరం కృషి చేద్దామన్నారు.ఈ సందర్భంగా కవి సంచిక మాసపత్రిక 50వ సంచికను ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు.కార్యక్రమంలో యువజనాభ్యుదయం, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ ప్రభుత్వ కార్యదర్శి వాడ్రెవు వినయ్ చంద్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన, భాషా,సాంస్కృతిక శాఖ సంచాలకులు ఎ. శ్రీనివాస్, పూర్వ సంచాలకులు మల్లికార్జున్ కవి కోకిల గుర్రం జాషువా పురస్కార గ్రహీతలు, శాఖాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## రాష్ట్ర దళిత జర్నలిస్టు ఫోరం సభ విజయవంతం

వాయిస్ టుడే సెప్టెంబర్ 28( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట్ జిల్లా చేర్యాల దళిత జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో రవీంద్ర భారతి లో నిర్వహించిన రాష్ట్ర చైతన్య సభకు మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసినారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎర్రోళ్ల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ప్రతి జర్నలిస్ట్ ఆత్మధైర్యంతో పనిచేస్తూ దళితుల సమస్యలపై తమ కళలను ఎక్కుపెట్టాలని సూచించారు .దళిత జర్నలిస్టుపై తీవ్రమైన వివక్ష కొనసాగుతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డి జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్ మాట్లాడుతూ దళిత జర్నలిస్టుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తగ్గేదే లేదు అని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డేవిడ్ మాట్లాడుతూ ఇప్పటికీ దళిత జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డులు అందలేదని ఆయన అన్నారు. దళిత మహిళ జర్నలిస్ట్ కర్రోళ్ల అన్నమ్మ నవజీవన్ మాట్లాడుతూ అనునిత్యం అన్యాయాలను ప్రశ్నిస్తూ తమ కలాన్ని గలాన్ని ఎక్కు పెట్టాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున దళిత జర్నలిస్టు ఫోరం తరలివచ్చి సభను విజయవంతం చేశారు.



## ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలపాలి: సిపిఎం డిమాండ్

భద్రాచలం, సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే): భద్రాచలంకు ఆనుకుని ఉన్న ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి. నర్సారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం శాఖ మహాసభల్లో భాగం గా శనివారం రాజుపేట "బీ శాఖ 8వ మహాసభ" డి .సీతామహాలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ గత పాలకులు నిర్లక్ష్యం ఫలితంగా భద్రాచలం తీవ్రంగా నష్టపోయిందని ఆంధ్ర విభజనలో భాగంగా ఆంధ్రాలో కలిసిన భద్రాచలం కు అనుకుని ఉన్న ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు ప్రస్తుతం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజుపేట కాలనీలో ఒక భాగం ఆంధ్ర ఒక భాగం తెలంగాణలో ఉండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కరెంటు మీటర్లు, మిషన్ భగీరథ నీళ్లు కూడా వారికి అందుబాటులోకి రాలేదని ఆయన విమర్శించారు. పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకురాలు నాదెళ్ల లీలావతి ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, నాయకులు నాదెళ్ల లీలావతి, ఎం.వి ఎస్ నారాయణ, వై. వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి , ఎన్ నాగరాజు, యు జ్యోతి, జీవనజ్యోతి, ఎస్. భూపేంద్ర పాల్గొన్నారు.

## దేశం కోసం జీవితాన్నే అంకితం చేసిన వీరుడు భగత్ సింగ్

**చిత్రంతో ఘన నివాళులు అర్పించిన రామకోటి రామరాజు**




వాయిస్ టుడే సెప్టెంబర్ 28 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట జిల్లా గజ్వేల్ భగభగ మండే అగ్నిఖనిక, విప్లవ వీరకిశోరం షాహిద్ భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా సుద్ద ముక్కలను ఉపయోగించి 2రోజులు శ్రమించి భగత్ సింగ్ అపురూప చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 24 ఏళ్ల వయసులో నిండు నూరేళ్ల జీవితాన్ని ఆనందంగా ఉరికంబానికి అంకితం చేసిన మహా దేశభక్తుడు భగత్ సింగ్ అన్నాడు. అయన జన్మించిన ఈ రోజు మనకందరికి పండుగ రోజు అన్నారు. ఒకటే ఆవేదన భరతమాత నీ కోసం నేనేం చేయగలను నీ నుదుటిన సింధూరం చెరిగిపోకుండా నా రక్తాన్ని దర్పణంగా ఇస్తున్నా నా ఒంట్లో ఉన్న చివరి రక్తపు బొట్టు నీ కోసమీ అన్న మహానీయుని మాట మరువొద్దన్నారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా పరిశీలిన

**సిడియస్ కొరకు స్థల పరిశీలన...**

**సదరన్ సర్టిఫికెట్ల అక్రమాలపై విచారణకు ఆదేశం...**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్....**

సూర్యాపేట, సెప్టెంబర్ 28 వాయిస్ టుడే ప్రతినిధి)పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి జిల్లా కలెక్టర్ శనివారం నాకస్మికంగా సందర్శించారు. ఓపి రిజిస్టర్ను, ఎఎంసి వార్డులను కలెక్టర్ పరిశీలించారు. టీ హబ్ పరిశీలించి సిబ్బంది వివరాలు రక్త పరీక్షలు కేంద్రాన్ని రేడియాలజీ అల్ట్రా స్కాన్ రోజుకు ఎన్ని జరుగుచున్నవో వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు సెంట్రల్ డ్రగ్ స్టోర్ కొరకు స్థలాన్ని పరిశీలించారు త్వరలో సూర్యాపేటలో కూడా సెంట్రల్ ట్రక్ షోరూం ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు సదరన్ క్యాంప్ సర్టిఫికెట్ల విషయంలో పలు ఆరోపణలు వస్తున్నాయని ఇట్టి అక్రమాలపై విచారణకు ఆదేశించినట్టు కలెక్టర్ తెలిపారు సదరన్ క్యాంపు నిర్వహణ సర్టిఫికెట్ల జారీ రిజిస్టర్ ను కలెక్టర్ పరిశీలించారు.



వాయిస్ టుడే

హైదరాబాద్
ఆదివారం, 29 సెప్టెంబరు 2024



## ఆర్ ఎస్ ఆర్ భారతీయ అంతరిక్ష వారోత్సవాలు

నెల్లూరు, సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): భారతీయ అంతరిక్ష వారోత్సవాలు పురస్కరించుకొని స్థానిక స్టోన్ హౌస్ పేట లో ఉన్న ఆర్ ఎస్ ఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల లో విద్యార్థులచే రాకెట్, శాటిలైట్ , ప్లానెట్స్, సోలార్ సిస్టమ్ నమూనాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. సైన్స్ ఉపాధ్యాయుడు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా వివిధ నమూనాలను చేసుకొని వచ్చి ప్రదర్శించి వాటి గురించి వివరించారు. చివరగా అక్టోబర్ 4 నుంచి అక్టోబర్ 10 వరకు ప్రపంచ వ్యాప్తంగా 'ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు' జరుపుకోనున్నట్లు ఐక్యరాజ్యసమితి ప్రకటించింది.మన పాఠశాలలకు అక్టోబర్ 2 నుంచి సెలవలు ఉన్నందు వల్ల మనం ముందుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం అని తెలిపారు. చక్కని ప్రదర్శనలకు మురిగిపూడి ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు.



## లోక్ అదాలత్‌లో 900 కేసులు పరిష్కారం

భద్రాచలం, సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే): భద్రాచలం జ్యుడీషియల్ కోర్టు లో శనివారం నేషనల్ లోక్ అదాలత్ కార్యక్రమం భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి చైతన్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం ఆవశ్యకత గురించి మేజిస్ట్రేట్ ఎం. వెంకటేశ్వర్లు ఈ లోకదాలత్ లో రాజీ పడినటువంటి ఇరు పార్టీలు గెలిచినట్టేనని, వారు సమయం ఆదా చేసుకున్నట్లేనని వివరించారు. కక్షిదారులందరూ తమ కేసులను పరిష్కరించు కోవాలని మేజిస్ట్రేట్ కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్, సీఐ సిహెచ్ సంజీవ్ రావు, లోక్ అదాలత్ మెంబర్ సింగం మల్లేష్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ అధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ లోక్ అదాలత్ లో సుమారుగా ఇప్పటివరకు కేసులు పరిష్కారం చేసినట్లు కోర్టు సిబ్బంది తెలిపినారు బ్యాంక్ కేసుల్లో 81,53 వేల రూపాయలు, ప్రభుత్వానికి సుమారు 3 లక్షల రూపాయలు వసూలు అయినట్లు తెలిపారు. 900 కేసులు పరిష్కారం అయినట్లు తెలిపారు.



## 7వ జాతీయ పోషణ మాసం సందర్భంగా అవగాహన కల్పించిన ఏసీడీపీఓ

ముదిగొండ మండలం సెప్టెంబర్ 28 వాయిస్ టుడే : 7వ జాతీయ పోషణ మాసం సందర్భంగా ఖానాపురం ప్రాథమిక ఉన్నత పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ఏసీడీపీఓ శారద శాంతి మాట్లాడుతూ 14 సంవత్సరాల బాలికలకు రక్త హీనత లక్షణాలు, కారణాలు, నివారణపై అవగాహన కల్పించారు. పోషణ మాసం సందర్భంగా సమతులాహారం గురించి, బి.ఎం.ఐ, ఎత్తుకు తగ్గ బరువు, ఆ వయస్సు లో ఎంత ఎత్తు, బరువు ఉండాలి అనే విషయం గురించి తెలియజేసారు.. విటమిన్ ఎన్ని రకాలు, ఏ విటమిన్ లోపం వల్ల ఏ ఏ జబ్బులు వస్తాయి రాకుండా ఎలాంటి ఆహార పదార్థాలు తినాలి అనే విషయం గురించి చెప్పటం జరిగింది.. పీరియడ్స్ టైం లో ఉపయోగించే శానిటరీ నాప్కిన్స్ గురించి బాలికలకు తెలియజేయటం జరిగింది..ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఐసిడిఎస్ బి గోపమ్మ, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు గాలి రాముకి ఘన సన్మానం

ముదిగొండ మండలం సెప్టెంబర్ 28 వాయిస్ టుడే : శనివారం రాత్రి జరిగిన ఉద్యమకారుల ఐక్యవేదిక హర హర కళాభవన్ హైదరాబాద్ లో జరిగింది. అందులో భాగంగా తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మాన ప్రశంసా పత్రాలు అందజేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హాజరయ్యారు తెలంగాణ ఉద్యమకారులకు గౌరవవేతనాలు గుర్తింపు కార్డు డిసెంబర్ 9 లోగా ప్రభుత్వం ఇస్తుందని మాట ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో భాగంగా ముదిగొండ మండల పరిధిలోని చిరుమరి గ్రామానికి చెందిన గాలి రాము గౌడ్ ని సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు.



# కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ వర్కర్స్, నాన్ పర్మినెంట్ కార్మికులు, ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి, కనీస వేతనాలు పెంచాలి: CITU డిమాండ్

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 28: నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ధర్నా కార్యక్రమని శనివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏవో కి వినతిపత్రం ఇవ్వడం జరిగిదని ఈ సందర్భంగా బొమ్మెన సురేష్ సిఐటియు నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలోని బాసర త్రిబుల్ ఐటీ హౌస్ కీపింగ్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న జీతాలు విడుదల చేయాలని GO-60 ప్రకారము వేతనాలు చెల్లించాలి ,2022సం. నుండి ఇప్పటి వరకు VDA డబ్బులు వెంటనే విడుదల చేయాలని కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్ పరిశ్రమలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్, నాన్ పర్మినెంట్, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, శాఖల్లోని కాంట్రాక్ట్-ఔట్సోర్సింగ్, యూనివర్సిటీ నాన్ టీచింగ్, మున్సిపల్, గ్రామ పంచాయితీ తదితర స్థానిక సంస్థలు, వైద్య ఆరోగ్య రంగం, విద్యుత్ రంగం, సింగరేణి, ఆర్టిసి తదితర రంగాల కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని,కనీస వేతనాలు పెంచాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని, 1979 వలస కార్మిక చట్టం పటిష్ఠంగా అమలుపర్చాలని, ఉద్యోగ భద్రత కల్పించాలలి. కోరడం జరిగిందని అన్నారు పర్మినెంట్ వర్కర్స్ సంఖ్య పడిపోయి నాన్పర్మినెంట్ ఎంప్లాయీస్ సంఖ్య




95% పెరిగింది. ఇందులో మహిళా వర్కర్స్ సంఖ్య కూడా 25% ఉంది. ఉత్పత్తి రంగంలో 34.6%, నిర్మాణ రంగంలో 23.1%, అగ్రికల్చర్లో 12.2%, మైనింగ్ & క్వారీ 4.2%, ట్రాన్స్పోర్ట్ 3.4%, ఇతర రంగాలు 2.0% చొప్పున ఉన్నాయి. ఆర్థిక వ్యవస్థలో వీరి పాత్రనే కీలకం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇస్తున్నాయి.కానీ కార్మికులకు కనీస వేతనాలు పెంచడం లేదు. 1979 అంతర్రాష్ట్ర వలన కార్మిక చట్టం అమలు చేయాలి! తెలంగాణ రాష్ట్రంలో కార్మిక శాఖ లెక్కల ప్రకారం 10 లక్షల 20 వేల మంది వలస కార్మికులు ఉన్నారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, నాన్ పర్మినెంట్ కార్మికులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి ఈ కార్యక్రమంలో బాసర IIIT యూనియన్ అధ్యక్షుడు ఫిరాజి, కార్యదర్శి సాయిలు, రేంజర్ల భారతి, సాయిబాబా ,లింగన్న, సిద్దు, గంగన్న, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆకాష్, సాయి, రవి తదితరులు పాల్గొన్నారు.



## కట్కూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, ఆట వస్తువులు, పెన్నులు అందించిన వరంగల్ వాసవి క్లబ్

### ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కట్కూరు ఉన్నత పాఠశాల హెచ్ఎం సిహెచ్. రఘు

వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 29 హుస్నాబాద్ నియోజకవర్గం: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కిన పేట మండలంలోవాసవి క్లబ్ వరంగల్ వారి ఆధ్వర్యంలో అక్కన్నపేట మండలం కట్కూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, పెన్నులు, ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం సిహెచ్. రఘు మాట్లాడుతూ.. మా కట్కూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఈ వస్తువులు అందజేయడం చాలా సంతోషకరమని, ఇట్టి సహకారానికి కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయులు తిప్పర్తి నాగేశ్వరరావు కి మరియు వాసవి క్లబ్ వరంగల్ వారికి పాఠశాల బృందం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మాధవి మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థులు గుర్తింపు పొందేలా విద్యనభ్యసించాలని, మున్ముందు పాఠశాలకు తగిన సహాయ సహకారాలు కూడా అందజేస్తామని తెలిపారు. రీజినల్ చైర్మన్ నాగరాజు మాట్లాడుతూ.. భవిష్యత్తులో విద్యార్థులకు మెరిట్ సాధించిన విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేస్తామని అన్నారు. వైస్ ప్రెసిడెంట్ నాగమళ్ళ వాణి మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేకమైన స్పోర్ట్స్ డ్రెస్ ను అందిస్తామని అన్నారు. అనంతరం పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఐ. వసంత, పాఠశాల విద్యార్థులచే తయారుచేసిన ఎర్త్ బాల్స్ ను వాసవి క్లబ్ వారికి పాఠశాల తరపున అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శ్రీమతి, వరంగల్ వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మాధవి, రీజినల్ చైర్మన్ నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ నాగమళ్ళ వాణి, క్లబ్ నెంబర్ విశ్వేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్త దానం

భద్రాచలం, సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన ఎంపీటీసీ వర్ష బాలకృష్ణ సంస్మరణ సభ కార్యక్రమంలో భాగం గా శనివారం ఆ పార్టీ కార్యకర్తలు రక్తదానం చేశారు. వైయస్సార్సీపి ఎంపీటీసీ వర్షా బాలకృష్ణ సంస్మరణ సభ కన్నాయి గూడెం లోని వారి స్వగృహం నందు నిర్వహించారు. వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ సహకారం తో మెగా బ్లడ్ క్యాంప్ ఏర్పాటు చేసారు. గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంస్మరణ సభ లో వైఎస్సార్సీపీ జిల్లా నాయకురాలు దామెర్ల రేవతి ప్రసంగించారు.



## హుస్నాబాద్ పట్టణంలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం

### పాల్గొన్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు తిరుమల గార్డెన్లో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి విచ్చేసి రాబోయే పట్టబద్రులఎన్నికల్లో తమ పేర్లు ఎలా నమోదు చేసుకోవాలో దానికి కావలసిన విధివిధానాలు ఎలా ఉంటాయో అంతే కాకుండా గత ప్రభుత్వాలు పట్టభద్రులకు ఏ విధంగా అన్యాయం చేశాయో ఈ ప్రభుత్వం పట్టభద్రులను ఏ విధంగా ఆదుకుంటుందో తెలియజేశారు అంతేకాకుండా రాబోయే రోజుల్లో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తామని నిరుద్యోగ భృతి కల్పిస్తామని ప్రతి చదువుకున్న నిరుద్యోగి కి ఏదో విధంగా ఉపాధి మార్గం ఏర్పాటు చేస్తామని గతంలో పట్టభద్రుల ఓట్లు 1, చిల్లర మాత్రమే పోలయ్య అని గతంతో కాకుండా రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటింగ్లో పట్టబదులందరూ బలోపేతమై ఓటింగ్ శాతాన్ని పెంచి ఒక మంచి నాయకుని ఎన్నుకోవాలని తద్వారా నిరుద్యోగులకు పట్టభద్రులకు న్యాయం జరుగుతుందని ఒకవేళ తనని ఎమ్మెల్సీగా గెలిపిస్తే పట్టబదులను పక్షాన మండలిలో మాట్లాడి సమస్యలను పరిష్కారానికి తన వంతు సహాయం చేస్తానని అంతేకాకుండా తన విద్యాసంస్థల ద్వారా కొంత సమాజ సేవా కార్యక్రమాలు చేపడుతున్నానని మరియుఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత తనకు వచ్చే జీతభత్యాలను చదువుకున్న పేద విద్యార్థులకు మరియు వివిధ రకాల సామాజిక సేవా కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా చేస్తానని తన వంతు సహకారంగా సమాజానికి వీలైనంతగా సేవ చేయడానికి తనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని పట్టబద్లను అభ్యర్థించారు ఈనెల 30 తారీఖు నుంచి ఆరో తారీకు వరకు జరిగే పట్టభద్రుల ఆన్లైన్ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని వారి యొక్క పేర్లు నమోదు చేసుకొని పట్టభద్రుల ఎన్నికలలో అత్యధికంగా ఓటు వేసి సమాజానికి ఒక మంచి మార్గం చూపాలని కొన్ని సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలు పట్టణాలు నుండి పట్టభద్రులు పాల్గొనడం జరిగింది.



## యాదాద్రిలో లాడ్జిలను ఆకస్మిక తనిఖీలు.. సీఐ రమేష్

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పరిధిలో ఉన్న లడ్జి లను టౌన్ సీఐ రమేష్,ఎస్ఐ అనిల్ కుమార్ పోలీస్ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు..అద్దె గదులలో బసచేసిన పూర్తి వివరాలు,నిర్వాహకులు రూమ్స్ ఇచ్చిన రికార్డులను పరిశిలించారులు.

# హుస్నాబాద్ పట్టణంలో బాల బాలికల పాఠశాలలో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఆల్ఫోర్స్ విద్య సంస్థ అధినేత నరేందర్ రెడ్డి

వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 29 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల లో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి హుస్నాబాద్ జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాలలో విద్యార్థిని & విద్యార్థులు త్రాగునీటి కి ఇబ్బందిపడుతున్న విషయంను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సింగసారం వెంకటయ్య మున్సిపల్ వైస్ చైర్మన్ ఐలేని అనిత మరియు స్థానిక కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ ల దృష్టికి తీసుకొనిరాగా మిత్రమండలి 87 సభ్యులు ఒంటెల కృష్ణ, బూట్ల రాజమల్లు మిత్రమండలి సహకారంతో సమస్యను అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి సహకారంతో మిత్ర మండలి 87 ఆధ్వర్యంలో ఈరోజు పాఠశాలలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను నరేందర్ రెడ్డి ప్రారంభించారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంనకు ముఖ్యతిథిగా హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి ఆకుల రజిత హాజరుఐ మాట్లాడ్తు పాఠశాల పేద విద్యార్థుల త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం



కృషిచేసిన మిత్రమండలి మరియు నరేందర్ రెడ్డి నీఅభినందించారు. ప్రభుత్వపాఠశాలలో చదువుతున్న పేదవిద్యార్థులకు సౌకర్యాల కల్పనకోసం మరిన్ని సహాయసహకారాలు అందించాలని రజిత కోరారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పేదవిద్యార్థులు ఉత్తమమైన ఉన్నతవిద్యబ్యాసం సేవచేసేందుకు నేను ఎల్లప్పుడూ అందుబాటులో వుంటానని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

స్థానిక కౌన్సిలర్ & మిత్రమండలి ప్రధాన కార్యదర్శి దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల త్రాగునీటి ఇబ్బందిని ఇటీవల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గారు విద్యార్థులకు ఏకరూప దుస్తులు & పాఠ్యపుస్తకాల పంపిణి సందర్భంగా మా ద్రుష్టికి తీసుకొనిరాగానే నేను మరియు వైస్ చైర్మన్ ఐలేని అనిత మా ఎస్ఎస్సి బ్యాచ్ సభ్యుల దృష్టిలో పెట్టగానే స్పందించిన మిత్రులు ఒంటెల కృష్ణ, అధ్యక్షులు బూట్ల రాజమల్లు, పెరుమాళ్ళ శ్రీనివాస్, నిరుమల రవీందర్, రాజేంద్ర ప్రసాద్ ల బృందంతో కలిసి నరేందర్ రెడ్డి సహకారం అందించాలని కోరగానే వారు ప్లాంట్ కోసం 25000/- ఆర్థిక సహకారం అందించి విద్యార్థుల దాహర్తి తీర్చటం కోసం సహకారం అందించిన నరేందర్ రెడ్డికి పాఠశాల విద్యార్థుల మరియు మిత్ర మండలి పక్షాన ధన్యవాదములు తెలిపారు అనంతరం చైర్మన్ ఆకుల రజిత, నరేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గమిత్ర మండలి పక్షాన ఘనంగా సన్మానం చేసారు ఈ కార్యక్రమంలో మిత్ర మండలి సభ్యులు పెరుమాళ్ళ శ్రీనివాస్, గుండోజు రాజేంద్ర ప్రసాద్, మాదిశెట్టి శ్రీనివాస్, రాజేశ్వర్ రెడ్డి, తోడేటి శ్రీనివాస్,రాజయ్య, మోహన్, నిరుమాళ్ళ రవీందర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించాలి

## రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్






రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే): రామగుండం పోలీస్ కమిషనర్ మంచిర్యాల జోన్ బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ ను శనివారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను సందర్శించి పోలీస్ స్టేషన్ సిసిసి పిటిషన్ లను వాటి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, మహిళలు, పిల్లలు, సీనియర్ సిటిజన్ లతో మర్యాదగా ప్రవర్తించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్ పోలీస్ అధికారుల సిబ్బంది వివరాలు వారు చేస్తున్న విధులు పనితీరు వారికి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి భౌగోళిక పరిస్థితులు లా అండ్ ఆర్డర్ ఇష్యూస్ రాబోయే పండుగల సమయంలో బందోబస్తు ఏర్పాటు, కాలనీ, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని తదితర అంశాలను ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. బ్లూ కోర్స్ సిబ్బందితో మాట్లాడి డయల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటనా స్థలానికి త్వరగా చేరుకోవాలని సూచించారు. బ్లూ కోర్స్, పెట్రోల్ కార్ సిబ్బంది రాత్రి సమయంలో రౌడీ షీటర్స్,కేడీలు, డిసి లు సస్పెక్ట్ షీట్స్ ల ఇళ్లను పాయింట్ బుక్స్ లను తప్పనిసరిగా తనిఖీ చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు ఫిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని గంజాయి, మత్తు పదార్థాల సరఫరా విక్రయం అక్రమ రవాణా సేవించడం వంటి వాటిపై అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, బెల్లంపల్లి ఎసిపి రవికుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర రావు, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి , ఎస్.ఐ రాజశేఖర్ ఉన్నారు.

## స్వచ్ఛత హీ సేవ -2024 భాగంగా జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలో ఏకో బ్రిక్స్ తయారీ చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబరు 28: స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్, స్వచ్ఛ హీ సేవ -2024 కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లోని పంచాయతీ కార్యదర్శిలు ఎకో బ్రిక్స్ తయారీ చేపట్టాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని అందరు ఎంపీడీవోలకు,ఎంపీలు తమ మండలాల్లోని పంచాయతీల లో సెప్టెంబర్ 30 తేదీ లోపు ఎక్కువ మొత్తం లో ఏకో బ్రిక్స్ తయారు చేసేవిదంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.మండల స్థాయి లో ఎక్కువ మొత్తం లో ఏకో బ్రిక్స్ తయ్యారు చేసిన గ్రామపంచాయతీ లను మండల స్థాయి టీమ్ సభ్యులైన ఏంపిడిఓ, ఎంపీవో, ఏపీవో, ఏపీఎం సభ్యులు ధ్రువీకరించి ఫోటోలతో డి ఆర్ డి ఏ కార్యాలయానికి సెప్టెంబర్, 30 సాయంత్రం 5:00 లోపు అందచేయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఎక్కువ మొత్తం లో ఏకో బ్రిక్స్ తయ్యారు చేసిన గ్రామపంచాయతీ కార్యదర్శులను జిల్లా స్థాయి లో ప్రాధన్యత క్రమంలో మొదటి పది స్థానాల్లో వచ్చిన వారికీ అక్టోబర్ 1 వ తేదీన ఐ డి ఓ సి కార్యాలయం పాల్వంచ నందు సన్మాన కార్యక్రమం మేమంటో బహుకరణ ఉంటుందని కలెక్టర్ తెలిపారు.




## నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల ఘనంగా నివాళులు

### పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కూతాడి నర్సింహ

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 28 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ మేడిపల్లి సర్పంచ్, ఎంపిటీసి కుత్తాడి నర్సింహ ఆధ్వర్యంలో పీర్జాదిగూడ కమాన్ వద్ద ఉన్న తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ జ్యోత్స్న, తిరునగరి, మేడిపల్లి నాయకులు గడం లక్ష్మణ్, విరమణి, సువర్ణ, మహేష్, ఖాదర్, చాంద్ పాషా, క్రిష్ణ కుమార్, ఉప్పల్ నియోజకవర్గ నాయకులు పబ్బతి శేఖర్ రెడ్డి, డాక్టర్ అశోక్, సాయి నాగార్జున, బజారు హేమంత్ గౌడ్, రేపన్ లక్ష్మణ్, శివ కేపి, మధు నాయుడు, లిఖీత్, రాజు, బంక రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## లాభాల బాట ఇప్పించిన ఘనత ఏఐటీయూసీదే

### ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ

రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 28 వాయిస్ టుడే: సింగరేణి కార్మికులకు లాభాల వాటా ఇచ్చిన ఘనత ఏఐటియుసికే దక్కుతుందని సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ అన్నారు. శనివారం ఆర్కేపీ సిహెచ్పీ లో ఫిట్ కార్యదర్శి హరి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వారా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు లాభాల వాటా లో 33 శాతం బోనస్ ఇప్పించడంతో పాటు కాంట్రాక్టు కార్మికులకు 5 వేల బోనస్ ఇప్పించామన్నారు. ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య యాజమాన్యంతో మాట్లాడి కాంట్రాక్టు కార్మికులకు సైతం లాభాలు వాట కల్పించాలని డిమాండ్ చేశారని అన్నారు. అలాగే కొన్ని సంఘాలు వాస్తవ లాభాలు నికర లాభాల మీద అవగాహన లేకుండా అవగాహన రహితంగా బాధ్యతారహితంగా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ కార్మికులను తప్పుదోవ పట్టిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. దీపావళి బోనస్ లాభాల బోనస్ ను కూడా లక్ష వరకు ఇవ్వాలని డిమాండ్ చేశామన్నారు. గతంలో టీబిజీకేఎస్ యూనియన్ 10 సంవత్సరాలు ఉండి కూడా కనీసం స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు కూడా నిర్వహించకుండా కార్మికులను మభ్యపెట్టి కార్మికులకు న్యాయంగా రావలసిన హక్కులను కూడా కాల రాసిందని అన్నారు. 10 సంవత్సరాల కాలంలో సింగరేణి నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలకు రెండు కోట్ల చొప్పున డబ్బులను ఇచ్చినప్పుడు ఏ కార్మిక సంఘం నోరు మెదపలేదని, ఇప్పుడు హక్కులు గుర్తొస్తున్నాయా అని అన్నారు. కావున కార్మికులందరూ గమనించి ఏఐటియుసి యూనియన్ కు మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ పి కమిటీ మెంబర్లు మాదాసి వేణుగోపాల్, మండల శ్రీనివాస్, చంద్రు కిషోర్ ,గోనే రాములు, భాస్కర్, కృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.ం

## బీజేపీ చేస్తున్న కుట్రలోని భాగంగానే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంటి పై ఈడీ దాడులు

### కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు వట్టికూటి సైదులు గౌడ్



ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 28 వాయిస్ టుడే : కాంగ్రెస్ ప్రభుత్వంలోనీ నాయకులను భయపెట్టడానికి, వారి యొక్క మానసిక స్థైర్యాన్ని దెబ్బకొట్టడానికి చేస్తున్న కుట్ర ఇది తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై కేంద్ర ప్రభుత్వం బిజెపి చేస్తున్న కుట్రపూరితలో భాగంగానే ఈడి దాడులు అన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులపైనే అని ఖమ్మం జిల్లా నాయకులు వట్టికూటి సైదులు గౌడ్ తీవ్రంగా ఖండించారు. ప్రజా నాయకుడు నిరుపేదల పెన్నిధి అందరినీ ఆదరించే మనిషిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన సజావుగా సాగుతున్న తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి ప్రజలను తప్పుదోవ పట్టించి తెలంగాణలో భయభ్రాంతులను అలజడులు సృష్టించడానికి కుట్రతో కక్షపూరితంగా మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మీద కేంద్ర ప్రభుత్వం ఈడి దాడులు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు వట్టికూటి సైదులు గౌడ్ అన్నారు. ప్రజాసేవలో నిరంతరం ఉంటూ ప్రజల శ్రేయస్సును లక్ష్యంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల హృదయాల్లో శీనన్నగా పేరుగాంచిన మంత్రి మీద కేంద్ర బిజెపి ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలు చేస్తుందని ఆయన అన్నారు ఇలాంటి చర్యలను భవిష్యత్తులో బిజెపి ప్రభుత్వం ప్రజాక్షేత్రంలో తీవ్ర విమర్శలు ఎదుర్కోక తప్పదని ఆయన అన్నారు.

# ప్రభుత్వ పెట్టుబడి మీద వ్యాపారం చేస్తున్న రైస్ మిల్లర్లు

### రైస్ మిల్లర్లు 30 కోట్ల నుంచి 40 కోట్ల ధాన్యం పెండింగులు పడ్డ రైస్ మిల్లర్లు

### బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్



వాయిస్ టుడే ప్రతినిధి వనపర్తి : గత కొంత కాలంగా సివిల్ సప్లై లో అక్రమాలు నడుస్తున్నాయి మనం చూస్తున్నాం. డి ఎమ్, సివిల్ సప్లై లో ఏ విధంగా వ్యవహరిస్తున్నారు. ఏ పేపర్లో చూసిన ఎక్కడ చూసినా అధికారులు మిల్లర్లు సీఎంఆర్ రైస్ ను మిల్లింగ్ చేస్తలేరు .ఇప్పటివరకు ప్రభుత్వానికి 55000 వేల మెట్రిక్ టన్నులు రావాల్సి ఉన్నది. నిన్నటికే మిల్లర్స్ కు ఇచ్చిన గడువు పూర్తయినది. రాచాల డి ఎమ్,ని కలిసి వారిని వివరణ కోరగా మిల్లర్లు ఎంత మంది వున్నారు అని అడిగారు. వారిలో డిఫాల్టర్లు 72 మంది ఉన్నారు అని డి ఎమ్, సమాధానం ఇచ్చారు.ఎంత మంది మిల్లర్లపై మీరు కేసులు పెట్టారు. 40 మందిపై కేసు నమోదు చేశాము. ఆర్.ఆర్ యాక్ట్ రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం 8 మంది మిల్లర్లపై క్రిమినల్ కేసులు పెట్టామనీ అన్నారు . క్రిమినల్ కేసులు అయిన మిల్లర్ల ఇంటికి వెళ్లి ఫ్యాన్లు కూలర్లు ఏసీలు ఫ్రిజ్లు కారు తీసుకొని వచ్చామని అన్నారు. రెవెన్యూ అధికారులు, ఇన్ఫోర్స్మెంట్, విజిలెన్స్ అధికారులు మిగతా 32 మంది పైన ఏమి చేశారు అని రాచాల, డి ఎమ్, ను ప్రశ్నించారు.ప్రజల కోసం ప్రభుత్వం పెట్టుబడి పెట్టి , ప్రభుత్వం తెచ్చిన అప్పుకు ఇంట్రెస్టు కడుతుంటే మిల్లర్లు మాత్రం పేదచెవిన పెట్టి కేటాయించిన ధాన్యాన్ని అక్రమంగా అమ్ముకొని కోట్ల రూపాయలు దండుకున్నట్లు ఆయన ఆరోపించారు. కోట్ల రూపాయలు పెండింగ్ ఉన్న రైస్ మిల్లర్ల చిట్ట బయట పెట్టేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన సవాల్ విసిరారు. ఈరోజు ఉన్న పరిస్థితుల ప్రభుత్వ పెట్టుబడితోటి వ్యాపారం చేస్తున్నది మిల్లర్లు. ప్రభుత్వం నాబార్డ్ తోనా కూడా అప్పులు తీసుకొచ్చి బయట కొన్న వడ్లకు ప్రభుత్వం వడ్డీ కడతాఉంది. ప్రభుత్వానికి రిటర్న్ ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ఇవ్వకుండా వారు ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు అమ్ముకున్నారు అని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా 55000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ఇవ్వాల్సిన రైస్ మిల్లర్లు తిరిగి ఇవ్వకపోవడం వెనక ఉన్న ఆంతర్యం ఏంటని ఆయన అన్నారు. గతంలో జాయింట్ కలెక్టర్ గా ఉన్న వేణుగోపాల్ సివిల్ సప్లై వ్యవస్థను జిల్లాలో భ్రష్టు పట్టించాడని మండిపడ్డారు. గత పాలకులు మిల్లర్లను ప్రోత్సహించడం వల్లే ఇంకా దౌర్భాగ్యం వాటిలిందన్నారు. కొత్తగా వచ్చిన ప్రజాపాలన రేవంత్ రెడ్డి సర్కార్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మిల్లర్లపై సీరియస్ గా ఉన్నారని తెలిపారు. అధికారులు అలసత్వం వీడి నామమాత్ర చర్యలు కాకుండా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దృష్టి సారించి రికవరీ యాక్ట్ తో పాటుగా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు మిల్లర్లుగా ఉండడంతో అన్యాయం జరిగింది. అదే నాయకులు ఇప్పుడు ప్రస్తుతం కాంగ్రెస్ నాయకులను కలిసేందుకు ప్రదక్షిణలు చేయడం.విడ్డురమ న్నారు.ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి నాయకులు రాఘవేందర్ గౌడ్, బాలరాజు యాదవ్, భరత్,మహిందర్ నాయుడు, శివ గౌడ్, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు..




## భగత్ సింగ్‌కి భారతరత్న అవార్డు ఇవ్వాలి

### భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించి, అమలు చేయాలి

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి

వాయిస్ టుడే సెప్టెంబర్ 28 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ): సిద్దిపేట జిల్లా భగత్ సింగ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి సిద్దిపేట జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ విగ్రహానికి ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు సిద్దిపేట జిల్లా నిర్మాణ బాధ్యులు మంద పవన్ తో కలిసి పూలమాల వేసి నివాళు లర్పించారు.. ఈ సందర్భంగా జిల్లాలో ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భగత్ సింగ్ జీవితం భారత దేశ యువతకు స్ఫూర్తిదాయకమని, అటువంటి మహనీయుని త్యాగాలను నేటి సమాజానికి తెలపాల్సిన భాద్యత పాలకులదేనని ఉద్ఘాటించారు. భగత్ సింగ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఐక్యతను చీల్చే మతోన్మాద రాజకీయాలు నేడు దేశంలో విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని, స్వాతంత్ర్య ఉద్యమ కాలంలోనైనా.... నేటి కాలంలోనైనా అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చి దోపిడీదారులకు ఉపకరించే, దేశ ద్రోహ కర్తవ్యాన్నే మతోన్మాద శక్తులు నెరవేరుస్తున్నాయని ధ్వజమెత్తారు. దేశ స్వాతంత్ర్య సముపార్జన ధ్యేయంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్ సింగ్ స్వాతంత్ర్య అనంతరం కుల, మతాలకు అతీతంగా ధనిక, పేద తారతమ్యాలు లేని, అవినీతి రహిత సమసమాజ స్థాపన కలలు కన్నాడన్నారు. మతోన్మాద ముక్త భారతం సాధించడానికి భగత్ ఆలోచనలు, ఆయన చూపిన కార్యాచరణ, మనకు తరగని స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. ఇనుప కండరాలు, ఉక్కునరాలు గల యువత దేశానికి అవసరం అని ప్రభోదించి సూక్తిగా నిలిచి "ఆత్మ విశ్వాసంకు మించిన ఆయుధం లేదని చాటి చెప్పిన భగత్ సింగ్ ప్రేరణతో, యువజనులతో మమేకమై ఉత్తేజ, ఉద్వేగభరితమైన ఉద్యమాలు సాగిస్తూ ఏఐ ఎస్ ఎఫ్ విద్యార్థుల గుండెల్లో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు వేల్పుల ప్రసన్న కుమార్,సుధాకర్, అనిరుద్ తదితరులు పాల్గొన్నారు.



## అఖిల భారత పద్మశాలి అన్నసత్రంలో ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ జయంతి వేడుకలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: స్వాతంత్ర్య సమరయోధులు మాజీ మంత్రివర్యులు స్వర్గీయ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని యాదగిరిగుట్ట అఖిల భారత పద్మశాలి అన్నదాన సత్రంలో బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశాలి సంఘం అధ్యక్షులు కత్తుల సుదర్శన్ హాజరై కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు..పద్మశాలి సంఘం ప్రతినిధులు బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కొండ లక్ష్మణ్ బాపూజీ చేసిన స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని.బడుగు బహీన వర్గాలకోసం పోరాడిన యోధుడని, పద్మశాలిల హక్కుల కోసం దీక్షలు,ఉద్యమాలు చేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాట్రాన్ .చిలువేరు కాశినాథ్ పద్మశాలి. అధ్యక్షులు కత్తుల సుదర్శన్ రావ్ పద్మశాలి కార్యనిర్వాహక అధ్యక్షులు: దీకొండ జోగయ్య పద్మశాలి ఉపాధ్యక్షులు కూరపాటి వెంకటేశ్ పద్మశాలి చుంచు నాగభూషణం పద్మశాలి కోమటి సత్యనారాయణ పద్మశాలి యెలుగం వెంకటమల్లు పద్మశాలి కోండై శ్రీధర్ ఉపేంద్రం పద్మశాలి ప్రధాన కార్యదర్శులు: చిక్కా దేవదాసు పద్మశాలి రచ్చ శ్రీనివాస్ పద్మశాలి కోశాధికారి బడుగు మల్లేశం పద్మశాలి .సహాయ కార్యదర్శులు .వంగరి బాలనర్సయ్య పద్మశాలి మిర్యాల రంగయ్య పద్మశాలి పాశికంటి నాగమూర్తి పద్మశాలి గుజ్జ బలరాములు పద్మశాలి దిడ్డి కె. లలితకుమార్ పద్మశాలి కార్యవర్గ సభ్యులు.గంజి సూర్యనారాయణ పద్మశాలి కోడూరి నర్సింహ్మా (రాజు) పద్మశాలి ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు వినతి

అనంత పురం సెప్టెంబర్ 28 వాయిస్ టుడే : అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయములో మన ఇల్లు మన గౌరవం అనే కార్యక్రమానికి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ అధ్యక్ష వహించి గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గాను తెలుగుదేశం ప్రభుత్వంలో ఒక్కొక్క లబ్దదారుడు 25 వేల నుంచి 50 వేల వరకు డిడి రూపంలో చెల్లించడం జరిగింది. కానీ ఇల్లు మంజూరు కాలేదు. ఈ యొక్క విషయాన్ని తెలియజేయడానికి ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు పి వి ప్రసాద్ రావు , రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు పార్వతమ్మ , అనంతపురం నగర అధ్యక్షురాలు ఎస్కే సంధ్య కార్యవర్గ సభ్యులు ఎస్కే కె రాఘవేంద్రరావు కరణం నరసింహ రావు రాజేశ్వరి శ్రీరామ మూర్తి పాల్గొనడం జరిగినది. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ లబ్ధిదారులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

